


మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్స్క్రైబ్, లైక్,



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 314 | కర్నూలు | ఆదివారం డిసెంబర్ 14 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi







# తిరువనంతపురంలో కాషాయ జెండా

**కార్పోరేషన్ ఎన్నికల్లో లెఫ్ట్ పాలనకు చరమగీతం**
**101 స్థానాలకు 50 సీట్లు గెల్చుకున్న ఎన్‌డిఎ**
**కేరళ రాజకీయాల్లో ఇదో కీలక మలుపు అన్న ప్రధాని**
**ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సాగుతామని ప్రకటన**
**పనిచేసిన కార్యకర్తలను అభినందించిన మోడీ**



తిరువనంతపురం,డిసెంబర్13(శ్రీచక్ర) తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా నేతృత్వంలోని ఎన్డీఏ విజయం సాధించింది. ఈ గెలుపుతో 45 ఏళ్లుగా ఆ స్థానంలో అధికారంలో ఉన్న వామపక్ష పాలనకు ముగింపు పలికింది. తిరువనంతపురం కార్పొరేషన్‌లోని 101 వార్డుల్లో భాజపా 50, ఎల్డీఎఫ్ 29, యూడీఎఫ్ 19, స్వతంత్ర అభ్యర్థులు రెండు స్థానాలు గెలుచుకున్నారు. ఇది ఓ రకంగా చరిత్ర సృష్టించిన విజయంగా భావించాలి. 2020లో జరిగిన ఇదే ఎన్నికల్లో.. ఎల్‌డీఎఫ్ 52 వార్డుల్లో విజయం సాధించింది. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే33 స్థానాల్లో, యూడీఎఫ్ 10 చోట్ల గెలుపొందాయి. అయితే.. 2026లో కేరళలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో.. తాజాగా జరిగిన ఎన్నికల్లో బీజేపీ ఆధిక్యం సాధించడం ప్రాధాన్యం సంతరించుకుంది. సుమారు నాలుగు దశాబ్దాల అనంతరం.. కమ్యూనిస్టు కంచుకోటలో కాషాయ జెండా ఎగరడంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా విజయం సాధించడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. కేరళ రాజకీయాల్లో ఇదో కీలక మలుపుగా అభివర్ణించారు. క్షేత్రస్థాయిలో తమ కార్యకర్తలు చేసిన కృషి వల్లే దాదాపు 45 ఏళ్లుగా ఈ స్థానంలో అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్‌ను ఓడించ గలిగినట్లు పేర్కొన్నారు. ఈ విజయం కోసం శ్రమించిన భాజపా కార్యకర్తలను అభినందించారు. కేరళ అభివృద్ధి భాజపాతో మాత్రమే సాధ్యమని ప్రజలు నమ్మడం వల్లే తమ పార్టీ విజయం సాధించిందన్నారు.

# నేడు యూపి బిజెపి అధ్యక్ష ఎన్నిక

**కేంద్రమంత్రి పంకజ్ చౌదరి**
**ఏకగ్రీవమయ్యే ఛాన్స్**

లక్నో,డిసెంబర్13(శ్రీచక్ర) ఉత్తరప్రదేశ్ బిజెపి అధ్యక్షపదవికి ఆదివారం ఎన్నిక జరుగనుంది. అయితే ఈ ఎన్నికలో రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవికి కేంద్ర సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు చేసే సమయంలో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఇద్దరు ఉప ముఖ్యమంత్రులు ఆయన వెంట ఉన్నారు.ఆదివారం రోజు ఓటింగ్ జరుగుతుంది. ఆ తర్వాత కొత్త రాష్ట్ర అధ్యక్షుడి పేరును ప్రకటిస్తారు. అయితే పంకజ్ చౌదరి తప్ప మరెవరూ రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేయలేదు. దీంతో ఓటింగ్ జరిగే అవకాశం చాలా తక్కువ అని పార్టీ వర్గాలు



చెబుతున్నాయి. అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేయడానికి ఆయన ఢిల్లీ నుంచి లక్నోకు వచ్చినప్పుడు ఆయనకు సాదర స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎంపీలందరినీ లక్నోకు పిలిపించామని, వాళ్లతో పాటు తాను కూడా వెళ్తున్నానని ఆయన చెప్పారు. యూపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నిక కావడం గురించి అడిగినప్పుడు, అలాంటిదేమీ లేదని, తాను కేవలం సమావేశానికి వెళ్తున్నానని అన్నారు. అలాగే పార్టీ హైకమాండ్ తనకు ఏ బాధ్యత ఇచ్చినా నెరవేరుస్తానని చెప్పారు. ఆ సమయంలో ఆయనతో పాటు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యూపీ ఎన్నికల పరిశీలకుడు వినోద్ తవ్డే కూడా ఉన్నారు. సీఎం యోగి ఆదిత్యనాథ్, పంకజ్ చౌదరి ఇద్దరూ కూడా గోరఖ్‌పూర్ ప్రాంతానికి చెందినవారు. పంకజ్ చౌదరి తూర్పు ఉత్తరప్రదేశ్‌లోని మహారాజ్‌గంజ్ నుంచి ఏడుసార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. ఆయన తన రాజకీయ జీవితాన్ని కౌన్సిలర్‌గా ప్రారంభించి, గోరఖ్‌పూర్ డిప్యూటీ మేయర్‌గా, ఆపై 1991లో తొలిసారి పార్లమెంటు సభ్యుడయ్యారు. యోగి ఆదిత్యనాథ్ రాజకీయాల్లోకి అడుగుపెట్టిన నాటి నుంచి కూడా ఈ ప్రాంత రాజకీయాల్లో పంకజ్ చౌదరి ఆయనకు ప్రత్యర్థిగా ఉన్నారు. పంకజ్ చౌదరి బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎదగడం ఉత్తరప్రదేశ్ రాజకీయాల్లో యోగి అధికారానికి క్లళెం వేయడంగా భావిస్తున్నారు. పంకజ్ చౌదరిని బీజేపీ కేంద్ర నాయకత్వానికి ప్రతినిధిగా పలువురు రాజకీయ విశ్లేషకులు పరిగణిస్తున్నారు.

# ఉపాధి హామీ పథకం పేరు మార్పులో ఆంతర్యమేమిటో

**దండగమారి ఖర్చు తప్ప మరోటి లేదు: ప్రియాంక**

న్యూఢిల్లీ,డిసెంబరు13(శ్రీచక్ర) : మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ గ్రాంటీ యాక్ట్ (ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ) పేరును పూజ్య బాపు గ్రామీణ ఉపాధి పథకంగా పేరు మార్చేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నించడాన్ని కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ తప్పుపట్టారు. తాజాగా ఈ చట్టం పేరు మార్పుకు సంబంధించిన నివేదికపై కాంగ్రెస్ నేత ప్రియాక గాంధీ శనివారం స్పందించారు. ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ పేరును మార్చే పక్రియ కోసం ప్రభుత్వ నిధులు ఖర్చవుతాయి. ఇది అనవసరమైన పక్రియ అని ఆమె కేంద్రాన్ని విమర్శించారు. ఈ విషయంపై మీడియాతో మాట్లాడుతూ.. 'ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ పేరు మార్చడం వెనుక ఉన్న ఆలోచనలేంటో నాకర్థం కాలేదు. మొదట మహాత్మాగాంధీ పేరు పెట్టారు. ఇప్పుడు ఆ పేరును మార్చాలని ప్రయత్నిస్తున్నారు. ఈ పేరు మార్చే పక్రియ కోసం చాలా ప్రభుత్వ నిధుల్ని ఖర్చు చేయాల్సి ఉంది. కార్యాలయాల నుండి, స్టేషనరీ వరకు.. ఇలా ప్రతిదానికీ పేరు మార్చాలి. ఇది ఖర్చుతో కూడుకున్న పక్రియ. అనవసరంగా ఇలా చేయడం వల్ల ప్రయోజనం ఏమిటి? నాకు అర్థం కాలేదు అని ఆమె కేంద్రాన్ని ప్రశ్నించారు.



# అంధ క్రికెటర్ దీపిక వినతి

**స్వగ్రామానికి రోడ్డు మంజూరు**
**వెంటనే ఆదేశాలు ఇచ్చిన డిప్యూటి సిఎం**

అమరావతి,డిసెంబర్13: అంధ క్రికెటర్ దీపిక కోరిందే తడవు ఆ గ్రామానికి రోడ్డు మంజూర య్యింది. డిప్యూటి సిఎంను అడిగిందే తడవుగా ఆమన వెంటనే రోడ్డును మంజూరు చేస్తూ ఆదేశాలు ఇచ్చారు. ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత మహిళల అంధుల క్రికెట్ జట్టును డిసెంబర్ 12వ తేదీ ఉదయం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభినందించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా అమరాపురం మండలంలోని మారుమూల గ్రామం తంబాళహట్టికి చెందిన జట్టు కెప్టెన్ దీపిక తన గ్రామం రోడ్ల పరిస్థితి వివరించి, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పవన్ కళ్యాణ్‌కు తెలిపారు. గ్రామానికి రోడ్డు వేయాలని వినతి చేశారు. అయితే, తాను వెంటనే చర్యలు తీసుకుంటానని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. దీపిక విజ్ఞప్తిని స్వీకరించిన పవన్



కళ్యాణ్ ఆ సాయంత్రానికే రోడ్డు నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశారు. గ్రామానికి నాణ్యమైన రోడ్డు వేయాలని అధికారులను ఆదేశించారు. ఉదయం విజ్ఞప్తి చేయగా.. ఆ సాయంత్రానికే రోడ్డు నిర్మాణానికి అనుమతులు ఇచ్చేలా పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకోవడంతో దీపికతో పాటు ఆ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా, మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో డిసెంబర్ 12వ తేదిన క్రికెటర్లు, శిక్షకులు, సహాయక సిబ్బందితో డిప్యూటీ సీఎం సమావేశమయ్యారు. ప్రపంచ కప్ సాధించిన క్రికెటర్లను అభినందించారు. ఒక్కో క్రికెటర్‌కు రూ. 5 లక్షల చొప్పున, శిక్షకులకు రూ.2 లక్షలు చొప్పున చెక్కులు అందించారు. అంతేకాకుండా, ప్రతి మహిళా క్రికెటర్‌కు పట్టు చీర, శాలువాతో పాటు జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీతో కూడిన బహుమతులను కూడా అందించి వారిని ప్రత్యేకంగా సత్కరించారు.

# తిరువనంతపురం కొర్పొరేషన్ బీజేపీ కైవసం

తిరువనంతపురం(శ్రీచక్ర) : కేరళలోని తిరువనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌కు జరిగిన ఎన్నికల్లో అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రెంట్ కాంగ్రెస్ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ ఫ్రంట్ కు గట్టి దెబ్బ తగిలింది. భారతీయ జనతా పార్టీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ విజయకేతనం ఎగురవేసింది. 101 వార్డులకు జరిగిన ఎన్నికల్లో 50 వార్డులను బీజేపీ కైవసం చేసుకుంది. ఎల్‌డీఎఫ్ 29 వార్డుల్లో గెలుపు సాధించగా, 19 వార్డులను యూడీఎఫ్ సొంతం చేసుకుంది. రెండు వార్డుల్లో ఇండిపెండెంట్లు గెలిచారు.తిరువనంతపురంలో ఇంతకుముందు 2020లో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగగా, ఎల్‌డీఎఫ్ 52 వార్డులు గెలుచుకుని విజయకేతనం ఎగురవేసింది. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే 33 వార్డులు, యూడీఎఫ్ 10 వార్డులు దక్కించుకున్నాయి.కాగా, వచ్చే ఏడాది కేరళ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉండగా తాజాగా జరిగిన తిరువనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌కు జరిగిన ఎన్నికల్లో బీజేపీ గెలుపు సాధించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# ఏపిలో ఉత్తమ పారిశ్రామిక విధానం

**భారత్ మార్కెట్లోకి విదేశీ పెట్టుబడులు**
**ఏపీ చాంబర్స్ బిజినెస్ ఎక్స్ పోలో మంత్రి**
**కొండపల్లి శ్రీనివాస్**




అమరావతి,డిసెంబరు13 (శ్రీచక్ర) : ఏ రాష్ట్రంలో లేని విధంగా నూతన పారిశ్రామిక విధానాన్ని ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు.భారత్ వైపు ప్రపంచం చూస్తోందన్నారు. భారత్‌లో పెట్టుబడులు ఎలా పెట్టాలని.. భారత్ మార్కెట్‌లో ఎలా అడుగు పెట్టాలనే దానిపై ప్రపంచ దేశాలు చూస్తున్నాయని వెల్లడించారు. ఏపీ చాంబర్స్ బిజినెస్ ఎక్స్ పోలో మంత్రి మాట్లాడుతూ.. పాతికేళ్ళ క్రితం చంద్రబాబు ఎలా ఆలోచించారో చూశామని.. ఐటీకి భవిష్యత్తు ఉంటుందని, నాటి యువతను ప్రోత్సహించారని గుర్తుచేశారు. అవసరమైన మౌళిక సదుపాయాలను ఆ నాడు ఏర్పాటు చేశారని తెలిపారు. తాను ఐటీ రంగంలో 16 ఏళ్ళు రాణించానంటే చంద్రబాబు నాయుడు ఆనాడు ఏర్పాటు చేసిన విధానాలే కారణమని చెప్పుకొచ్చారు. ప్రతీ ప్రొడక్ట్ కూడా భారత సమాజంలో విక్రయించే అవకాశం ఉంటుందని.. ప్రపంచంలో వాడే ప్రతీ వస్తువు భారత్‌లో వినియోగిస్తారని తెలిపారు. ఈ మేరకు ఎన్డీఏ ప్రభుత్వం, ప్రధాని పని చేస్తున్నారని అన్నారు. డ్రోన్ టెక్నాలజీ, ఏరో స్పేస్, బయో టెక్నాలజీ ఇలా అనేక రంగాల్లో క్లస్టర్‌లను ఏర్పాటు చేశారని మంత్రి తెలిపారు. చంద్రబాబు నాయుడు పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా పని చేస్తున్నారన్నారు. చిన్న తరహా పరిశ్రమలు అన్నీ ఆ దిశగా అడుగులు వేయాలని.. పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని సూచనలు చేశారు.పెద్ద పరిశ్రమలు వచ్చే దగ్గర చిన్న తరహా పరిశ్రమలకు అవకాశాలు ఉన్నాయని.. వాటిని చిన్న తరహా పరిశ్రమల పారిశ్రామిక వేత్తలు వినియోగించుకోవాలని సూచించారు. వ్యవసాయ ఉత్పత్తులకు భారత్‌లో మంచి డిమాండ్ ఉందని.. అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గట్టుగా పని చేయాలన్నారు. భారత్‌లో అగ్రికల్చర్ ప్రొడక్ట్స్ ఎక్కువగా తయారు అవుతాయని.. వీటికి అంతర్జాతీయ మార్కెట్ కల్పించే దిశగా అడుగులు వేయాలని చెప్పుకొచ్చారు. స్థానిక ఉత్పత్తులను గుర్తించి వాటికి తగ్గట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు వెళ్లి.. ఉన్న సమస్యలు అక్కడ వివరిస్తే.. పారిశ్రామిక భవిష్యత్తుకు కావాల్సిన పరిష్కారాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇటువంటి సిద్దాంతం ప్రపంచంలో జర్మనీలో ఉందన్నారు. విద్యార్థులను పారిశ్రామిక రంగానికి అనుసంధానం చేసే వ్యవస్థ ఇది అని తెలిపారు. మంత్రి నారా లోకేష్.. ఈ వ్యవస్థను దగ్గర ఉండి మానిటర్ చేస్తూ ఒక ఐఏఎస్ ఆఫీసర్‌ను కేటాయించారని చెప్పారు. వెంచర్ క్యాపిటల్ క్రియేట్ చేసి.. మానిటైజ్ చేసే తెలుసుకోవాలని అన్నారు.

# రెడ్ బుక్ పేరెత్తితేనే వణికిపోతున్నారు

**ఆనా సింహాలమన్నారు..నేడు గ్రామ సింహాల్లా మారారు**
**కొడాలి నానికి మంత్రి సుభాష్ స్ట్రాంగ్ కౌంటర్**

అమరావతి,డిసెంబరు13 (శ్రీచక్ర) మాజీ మంత్రి కొడాలి నానికి కార్మికశాఖ మంత్రి సుభాష్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి సంతోషం కోసం కొడాలి నాని నోటికి వచ్చినట్టు బూతులు మాట్లాడారని మండిపడ్డారు. రెడ్ బుక్ పేరెత్తితేనే గజగజ లాడిపోతున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. అవాకులు చవాకులు పేలాటం ఎందుకు ఇప్పుడు డైపర్లు వేసుకు తిరగడం ఎందుకు అంటూ ఎద్దేవా చేశారు. పులులు, సింహాలు అంటూ ఇప్పుడు గ్రామ సింహాలుగా మారిపోయారంటూ ఎద్దేవా చేశారు. ముందు యోగా, వాకింగ్ చేసి ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకో అంటూ కొడాలి నానికి హితవుపలికారు.మెడికల్ కాలేజీల విషయంలో వైసీపీ నేతల సంతకాల సేకరణ ఓ బోగస్ అని అన్నారు. వైసీపీ కార్యకర్తలు సంతకాలు పెట్టి పెట్టి వాళ్ళ చేతులు పడిపోతున్నాయంటూ ఎద్దేవా చేశారు. 151 యొక్క సీట్ల నుంచి 11 సీట్లకు ఎందుకు దిగజారేమో సంతకాల సేకరించాలని అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి విషయంలో విశాఖ దూసుకుపోతోందన్నారు. వైసీపీ హయాంలో విశాఖను గంజాయి హబ్‌గా, కబ్జాలకు కేంద్రంగా మార్చారని మండిపడ్డారు. విశాఖ అభివృద్ధిని చూసి వైసీపీ నేతలు ఓర్చుకోలేకపోతున్నారన్న్ ÷ర్ అయ్యారు. కక్ష సాధింపు చర్యలలో భాగంగా చంద్రబాబుపై పెట్టిన కేసులు ఒక్కొకటిగా వీగిపోతున్నాయని తెలిపారు. చంద్రబాబుని చూసి నేర్చుకుంటే ఇంకో 25 సంవత్సరాల తర్వాత అయినా అధికారం కోసం పోటీపడే అవకాశం ఉంటుంది అంటూ మంత్రి సుభాష్ పేర్కొన్నారు. విశాఖ అభివృద్ధిని చూసి వైకాపా నాయకులు ఓర్వలేకపోతున్నారని మంత్రి వాసంశెట్టి సుభాష్ విమర్శించారు. జగన్ సంతోషం కోసం మాజీ మంత్రి కొడాలి నాని గతంలో ఇష్టమొచ్చినట్లు మాట్లాడారని, ఇప్పుడేమో రెడ్ బుక్ పేరెత్తితేనే గజగజలాడిపోతున్నారని ఎద్దేవా చేశారు.



శ్రీచక్ర
ఆదివారం డిసెంబర్ 14 2025

# సంపాదకీయం

## భారత్ వద్దా.. విదేశాలే ముద్దా...

భారతీయులకు విదేశాలపై మోజు పెరుగుతున్నది. చదువు కోసం, ఉపాధి కోసం, సమాజంలో గుర్తింపు కోసం అనేకమంది ఇతర దేశాల వైపు చూస్తున్నారు. పాశ్చాత్య దేశాల్లో ఉండటాన్ని ఓ హోదాలాగా భావిస్తున్నారు. పై కారణాల వల్లనే ఏటా లక్షల మంది భారత్‌ను వీడుతున్నారు. అయితే ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా గొప్పలు చెప్పుకొనే పాలకులు దేశంలోని యువతకు ఉపాధి చూపకపోవడమే భవిష్య భారతం తరలిపోవడానికి ప్రధాన కారణం.కొన్నేళ్లుగా లక్షల మంది భారతీయులు.. మన దేశ పౌరసత్వాన్ని వదిలేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే గత 5 ఏళ్లలో ఏకంగా 9 లక్షల మంది భారతీయులు.. తమ పౌరసత్వాన్ని వదులుకున్నారని కేంద్రం.. పార్లమెంటులో వెల్లడించింది. ఇక గత 14 ఏళ్లలో ఈ సంఖ్య 20 లక్షలు దాటినట్లు వెల్లడించింది. భారత పౌరసత్వాన్ని వదిలేసి.. విదేశీ పౌరసత్వాన్ని స్వీకరిస్తున్న వారి సంఖ్య ఇటీవలి కాలంలో పెరుగుతుండటం గమనార్హం.విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ రాజ్యసభకు వెల్లడించారు. గత 14 సంవత్సరాలలో ఈ సంఖ్య 20 లక్షలు దాటింది. ఇటీవల సంవత్సరాలలో విదేశీ పౌరసత్వాన్ని ఎంచుకునే భారతీయుల సంఖ్య స్థిరంగా పెరుగుతోంది. మరోవైపు, విదేశాంగ శాఖ విదేశీ ఉద్యోగాల కోసం నకిలీ ఆఫర్లకు ఆకర్షితులవుతున్న భారతీయ యువత గురించి ఆందోళన వ్యక్తం చేసింది. సోషల్ మీడియా ద్వారా మోసాలు జరుగుతున్నాయని, వాటిని నివారించడానికి ప్రభుత్వం ఇ-మైగ్రేట్ పోర్టల్‌లో నమోదు కాని ఏజెంట్ల వివరాలను పొందుపరుస్తోందని మంత్రి తెలిపారు.భారతీయ పౌరసత్వాన్ని వదులుకునే వారి సంఖ్య క్రమంగా పెరుగుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ మేరకు కేంద్ర విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్.. గురువారం రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. భారత పౌరసత్వాన్ని వదిలేసుకున్న వారి గణాంకాలను పార్లమెంట్‌కు సమర్పించారు. గత 5 ఏళ్ల కాలంలో దాదాపు 9 లక్షల మంది భారతీయులు.. తమ పౌరసత్వాన్ని వదిలేసుకుని.. ఇతర దేశాల పౌరసత్వాలను తీసుకున్నట్లు కేంద్రమంత్రి కీర్తి వర్ధన్ సింగ్ వెల్లడించారు.కేంద్రం వెల్లడించిన గణాంకాల ప్రకారం.. 2011 నుంచి 2024 వరకు.. గత 14 సంవత్సరాల్లో 20 లక్షలకు పైగా భారతీయులు తమ పౌరసత్వాన్ని వదులుకున్నారని తెలుస్తోంది. భారత పౌరసత్వాన్ని వదులుకునే వ్యక్తులకు సంబంధించి.. వార్షిక రికార్డులను కేంద్ర ప్రభుత్వం భద్రపరుస్తుందని కేంద్రమంత్రి కీర్తి వర్ధన్ సింగ్ తెలిపారు. 2011-2019 మధ్య కాలంలో 11,89,194 మంది భారత పౌరసత్వాన్ని వదులుకున్నారని పేర్కొన్నారు.ఇటీవలి సంవత్సరాల్లో వేరే దేశాలకు చెందిన పౌరసత్వాలను తీసుకుంటున్న భారతీయుల సంఖ్య నిలకడగా పెరుగుతూ వస్తోందని కేంద్రమంత్రి తెలిపారు. ఏటా ఈ పౌరసత్వాలు వదిలేసుకుంటున్న వారి సంఖ్య పెరుగుతున్నట్లు ఈ గణాంకాల్లో స్పష్టంగా తెలుస్తోంది. ఉదాహరణకు.. 2024లో 2,06,378 మంది.. 2022లో 2,25,620 మంది పౌరసత్వాన్ని వదులుకున్నారు.విదేశాల్లో ఉద్యోగాలు చేయాలనుకునే భారతీయ యువత నకిలీ గల్ఫ్ ఉద్యోగ ఆఫర్ల బారిన పడుతూ అక్రమ రవాణా నెట్‌వర్క్‌ల ద్వారా మోసపోతున్నారని విదేశాంగ శాఖ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ ఈ సందర్భంగా పార్లమెంటుకు తెలిపారు. సోషల్ మీడియాలో వైరల్ అయ్యే జాబ్ ఆఫర్లను నమ్మి చాలా మంది మోసాలకు గురి అవుతున్నారని కేంద్రమంత్రి పేర్కొన్నారు. ఇలాంటి మోసాలను నివారించడానికి.. కేంద్ర విదేశాంగ శాఖ సోషల్ మీడియా ద్వారా దేశ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు కల్పిస్తోందని తెలిపారు.అదే సమయంలో రిజిస్టర్ కాని ఏజెంట్లపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ వెల్లడించారు. 2025 అక్టోబర్ నాటికి 3,505 నమోదు కాని ఏజెంట్ల వివరాలను.. ఈ-మైగ్రేట్ పోర్టల్‌లో పొందుపరిచినట్లు స్పష్టం చేశారు.భారతీయులు ఎక్కువగా విదేశాలకు ఎందుకు వెళ్తున్నారనే అంశంపై 'టైమ్స్ ఆఫ్ ఇండియా' 2023లో సర్వే చేసింది. ఆ సర్వే ప్రకారం.. విదేశాల్లో 8 గంటలే పని చేయాలన్న నిబంధనను కచ్చితంగా అమలుచేయడం, ఎక్కువ గంటలు పనిచేస్తే అందుకు నగదు చెల్లింపులు, తక్కువ ట్రాఫిక్, తక్కువ గాలి కాలుష్యం, అవినీతి తక్కువగా ఉండటం తదితర కారణాలను సర్వేలో పాల్గొన్నవారు చెప్పారు. అదే సమయంలో భారత్‌లో ప్రభుత్వాలు రాజకీయ నాయకుల నిర్ణయాలపై నడవటం.. కులం, మతం, ప్రాంతం ప్రాతిపదికన అభివృద్ధికి విరోధం కలిగించడం.. అవినీతి, లంచం తదితర కారణాల వల్ల విదేశాల బాట పడుతున్నట్టు మరి కొంతమంది చెప్పుకొచ్చారు.ఉపాధి అవకాశాలు లేకపోవడం కూడా మరో కారణం. 'సెంటర్ ఫర్ మానిటర్ ఇన్ ఇండియన్ ఎకానమీ- 2022' నివేదిక ప్రకారం.. ఆ ఏడాది మొదటి 9 నెలల నిరుద్యోగ రేటు 7 శాతంగా ఉంటే డిసెంబర్‌లో 8.3 శాతానికి పెరిగింది. అర్బన్ నిరుద్యోగ రేటు 10.9 శాతంగా ఉండటం గమనార్హం. పత్రికా స్వేచ్ఛ లేకపోవడం, పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ అమలుతో ఆర్థికవ్యవస్థ మందగమనం కూడా వలసలకు కారణాలే. ఎంతో ప్రతిభ ఉన్నవారు వలసలు పోవడం వల్ల మన దేశం భారీగా నష్టపోతున్నది. నాణ్యమైన విద్య, ఉపాధి, ఉద్యోగాలను కల్పించి ప్రజల జీవన ప్రమాణాలను పెంచి వలసలను తగ్గించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై దృష్టిసారించాలి.

## దేవాదాయశాఖ ప్రామాణిక నిర్వహణ విధానాల ప్రకారం దేవాలయాలను నిర్వహించాలి

**దేవాలయాల్లో భక్తులకు ఇబ్బంది కలగకుండా సౌకర్యాలను మెరుగుపర్చాలి**
**దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**





కర్నూలు , డిసెంబర్ 13 (శ్రీచక్ర): దేవాదాయ శాఖకు ప్రామాణిక నిర్వహణ విధానాలు వేదమంత్రాలతో సమానమని, ఆ మేరకు దేవాలయాలను నిర్వహించి శాఖ అభివృద్ధికి కృషి చేయాలని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం కర్నూలు లో డిప్యూటీ కమిషనర్ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం కర్నూలు, నంద్యాల జిల్లాల దేవాదాయ శాఖ అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...భక్తుల నుండి ఫిర్యాదులు రాకుండా దేవాలయాల్లో సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల మేరకు అర్చకులకు,వేదపండితులకు, ధూప, దీప, నైవేద్యాలకు, మరమ్మత్తులకు ప్రభుత్వం ఖర్చు చేస్తున్న విధానాలపై ప్రజల నుండి హర్షం వ్యక్తం అవుతోందన్నారు. దేవాలయ పునర్నిర్మాణ పనులు, అసంపూర్ణంగా మిగిలిపోయిన నిర్మాణాల మరమ్మత్తులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. దేవాలయాల ఆదాయ వనరులను,ఆస్తులను పరిరక్షించే చర్యలు పటిష్టంగా అమలు చేయాలన్నారు. దేవాలయ ప్రాంగణాలలో చెట్లను పెంచడం ద్వారా పర్యావరణాన్ని కాపాడాలని, పారిశుద్ధ్య చర్యల్లో లోపాలు లేకుండా సమర్థవంతంగా చేయాలని మంత్రి ఆదేశించారు. శ్రీవాణి నిధుల ద్వారా దేవాలయాల నిర్మాణం కోసం తగిన ప్రతిపాదనలు పంపాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రిన్సిపల్ సెక్రటరీ హరి జవహర్ లాల్ , కమిషనర్ రామచంద్ర మోహన్ లు మాట్లాడుతూ దేవాలయాల్లో భక్తులకు అందిస్తున్న సౌకర్యాలు, సేవలు, ప్రసాదంలో నాణ్యత, పారిశుద్యం తదితర అంశాల్లో ప్రజల నుండి సానుకూల స్పందన వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భక్తులతో మర్యాదగా ప్రవర్తించాలని, పండుగ రోజుకు, విశిష్ట దినాలలో దేవాలయాలను చక్కగా అలంకరించాలని సూచించారు. దేవాలయాల ఆస్తుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ హరి జవహార్ లాల్ , కమిషనర్ రామచంద్ర మోహన్ , రీజనల్ జాయింట్ కమిషనర్ ఆజాద్ , డిప్యూటీ కమిషనర్ గురు ప్రసాద్, సూపరింటెండెంట్ ఇంజనీర్ సతీష్ , అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్ రెడ్డి , మద్దిలేటి స్వామి ఈవో రామాంజనేయులు , మహానంది , ఉరుకుందు ఈరన్న తదితర దేవాలయాల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు,ఇంజనీర్లు తదితరులు హాజరయ్యారు.

## బాల్యవివాహాలను అరికడదాం..

**భారత దేశ అభివృద్ధికి సహకరిద్దాం**
**నైస్ కంప్యూటర్ అధినేత రాయపాటి శ్రీనివాస్**



కర్నూలు , డిసెంబర్ 13 (శ్రీచక్ర): బాల్యవివాహాల అరికట్టి భారతదేశ అభివృద్ధికి సహకరిద్దామని రాయపాటి శ్రీనివాస్ అన్నారు. శనివారం వెంకటరమణ కాలనీలోని నైస్ కంప్యూటర్ ఇన్స్టిట్యూట్లో కోనేరు ఎన్జీవో ఆధ్వర్యంలో బాల్య వివాహ విముక్తి 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం జరిగింది. ఆయన మాటాడుతూ రాజా రామ్మోహన్ రాయ్ వితంతు వివాహాల ప్రోత్సహించాడన్నారు. చిన్నపిల్లలకి పెళ్లి చేయడం వల్ల భర్త చనిపోతే జీవితాంతం వితంతువుగా ఉండాల్సిన పరిస్థితి ఉండేది అన్నారు. దాంతో 13 ఏళ్ల బాలిక భవిష్యత్తు అంధకారమయ్యే దన్నారు అందుకే కేంద్ర ప్రభుత్వం బాల్య వివాహాలను నివారించేందుకు బృహత్కర కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. బాల్య వివాహాక్ విముక్తి 100 కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయనఅన్నారు. తమ కాళ్ళపై తమ నిలబడాలంటే మంచి చదువులు చదవాలని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. చిన్న చిన్న అవసరాల కోసం, లేదా ఆనందం కోసం ప్రేమ పేరుతో మోసపోవద్దని బాలికలను హెచ్చరించారు. కనీసం డిగ్రీ దాకా చదివి తమ భవిష్యత్తును బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కోనేరు ఎన్జీవో సిఎస్ఎం చిన్న రామాంజనేయులు మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల తమ భవిష్యత్తు కాకుండా పిల్లల భవిష్యత్తు కూడా నాశనం అవుతుందన్నారు. 18 సంవత్సరాల లోపు పెళ్లి చేసుకుంటే బాలిక ఆరోగ్యం దెబ్బ తినడమే కాకుండా గర్భవతి అయితే గర్భంలోనే శిశు మరణించే అవకాశం ఉందన్నారు. ఒకవేళ జన్మించిన అంగవైకల్యం లేదా బుద్ధి మాంద్యం తో జన్మించే అవకాశం ఉందన్నారు. బాల్యవివాహాలు వ్యతిరేకించడం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయన్నారు. బాల్య వివాహాలు చేసుకుంటే ఎన్నో నష్టాలు ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం తోనే రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సాధ్యం

**రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్**



కర్నూలు , డిసెంబర్ 13 (శ్రీచక్ర): కూటమి ప్రభుత్వంలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో వేగవంతమైన, సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి. భరత్ స్పష్టం చేశారు. శనివారం కర్నూలులో కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి టీజీబీ మాట్లాడుతూ ఈ దేవదాయ శాఖ పరిపాలన భవన సముదాయం నిర్మాణానికి సుమారు రూ.5 కోట్ల నిధులు కేటాయించి పనులను పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో కేవలం పునాది వేసి పిల్లర్ స్థాయిలోనే నిలిచిపోయిన నిర్మాణాలను, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నిధులు మంజూరు చేసి పూర్తి చేసి ప్రారంభోత్సవాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. దేవాదాయ శాఖ మంత్రివర్యులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆనం రామ నారాయణరెడ్డి గారు పరిపాలనలో సుదీర్ఘ అనుభవం కలిగిన నాయకుడని , అన్ని శాఖలపై అవగాహనతో వ్యవహరించే వ్యక్తి దేవాదాయ శాఖ మంత్రిగా ఉండటం రాష్ట్రానికి ఎంతో మేలు చేస్తుందని మంత్రి టి.జి. భరత్ ప్రశంసించారు.రాష్ట్రవ్యాప్తంగా దేవాదాయ శాఖకు సంబంధించిన సుమారు నాలుగు లక్షల ఎకరాల భూమి ఉందని, వాటిని క్రమబద్ధీకరించి సమర్థవంతంగా వినియోగించడంతో పాటు టూరిజం అభివృద్ధి, చారిత్రక ప్రాధాన్యత కలిగిన దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ చర్యల ద్వారా భక్తుల సౌకర్యాలు మెరుగుపడడమే కాకుండా స్థానికము గా ఆర్థికాభివృద్ధి కూడా జరుగుతుందని పేర్కొన్నారు. ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలు ఎన్డీఏ ప్రభుత్వం, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టి గల నాయకత్వంలోనే సాధ్యమవుతున్నాయని అన్నారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర పురోగతిని లక్ష్యంగా పెట్టుకున్న ఈ ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తించి మద్దతు ఇవ్వాలని మంత్రి సూచించారు. పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఉన్న ప్రదేశంగా విశాఖపట్నం వేగంగా ఎదుగుతోందని అన్నారు. అలాగే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. అనంతపురం నుంచి కర్నూలు జిల్లా వరకు ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి, లేపాక్షి ప్రాంతంలో డిఫెన్స్, స్పేస్, స్టీల్ రంగాలకు సంబంధించిన ప్రత్యేక కారిడార్‌ల అభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ప్రాంతం అభివృద్ధి చెందేలా సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా నిరంతరం పని చేస్తోందని మంత్రి టి.జి. భరత్ అన్నారు.ఈ సందర్భంగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే దేవదాయ శాఖకు సంబంధించిన ధార్మిక భవనం పూర్తిస్థాయిలో నిర్మాణం పూర్తయిందని తెలిపారు., రాయలసీమకు తలమానికంగా నిలిచే విధంగా ఈ నూతన కార్యాలయాన్ని అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలో ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. దేవదాయ శాఖకు సంబంధించిన అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా ప్రజలకు సేవలు అందించేందుకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలతో ఈ కార్యాలయాన్ని రూపొందించారని, ఇది భవిష్యత్తులో శాఖ పనితీరును మరింత మెరుగుపరచడంలో కీలకంగా నిలుస్తుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆలయాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, దూప నైవేద్య దేవాలయాలకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. దీని ద్వారా చిన్న ఆలయాలు కూడా ఆర్థికంగా బలోపేతం అవుతూ, నిత్య పూజలు, కైంకర్యాలు నిరంతరంగా నిర్వహించుకునే పరిస్థితి ఏర్పడిందని వివరించారు. దేవదాయ శాఖ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ, ' అనుభవజ్ఞుడిని నియమించడం పరిపాలనలో సుదీర్ఘ అనుభవం కలిగిన ఆయన దేవదాయ కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు.

## అవార్డు గ్రహీతలకు మంత్రి సవిత, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చే ఘన సత్కారం



శ్రీకాళహస్తీ,డిసెంబర్ 13(శ్రీచక్ర):జాతీయ హస్తకళల వారోత్సవాల సందర్భంగా 2023, 2024 సంవత్సరాలకు గాను ఆంధ్రప్రదేశ్‌కు జాతీయ హస్తకళ అవార్డులు లభించడం గర్వకారణం అని మంత్రి సవిత పేర్కొన్నారు.తోలు బొమ్మలు, కలంకారి,ఏటికొప్పాక బొమ్మల వంటి సంప్రదాయ కళల్లో మన కళాకారులు జాతీయ స్థాయిలో సత్తా చాటారు.శ్రీకృష్ణ చరిత తోలు బొమ్మల తయారీ కళలో డి.శివమ్మకు శిల్ప గురు అవార్డు అలాగే కలంకారి హ్యాండ్ పెయింటింగ్‌లో విజయలక్ష్మికి జాతీయ హస్తకళ అవార్డు,2024 సంవత్సరానికి సంబంధించి ఏటికొప్పాక బొమ్మల తయారీలో గోర్సా సంతోష్‌కు జాతీయ హస్తకళ అవార్డు లభించగా, తోలు బొమ్మల తయారీ విభాగంలో కందాయ్ అంజనప్పకు అలాగే క్రాఫ్ట్ విభాగంలో తోలుబొమ్మల తయారీలో ఖండే హరనాథ్‌కు ప్రత్యేక ప్రస్తావన అవార్డులు లభించాయి.శ్రీకాళహస్తిలో అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం చేయడం జరిగింది.కళాకారులను అభినందిస్తూ హస్తకళ రంగానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చాను.కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి,ఏపీ హ్యాండ్ క్రాఫ్ట్ చైర్మన్ డాక్టర్ హరిప్రసాద్,డైరెక్టర్ లు,అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## హస్తకళలు, చేనేత అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కృషి అమోఘం: గుత్తి త్యాగరాజు ఆంధ్రప్రదేశ్‌కు 10 జాతీయ అవార్డులు రావడం విశేషం



వరదయ్యపాలెం,డిసెంబర్ 13(శ్రీచక్ర):హస్తకళలు, చేనేత రంగాల అభివృద్ధికి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కృషి అభినందనీయమని ఏపీ దేవాంగ అభ్యుదయ సేవా సంఘం కన్వీనర్ గుత్తి త్యాగరాజు అన్నారు.ఆంధ్రప్రదేశ్‌కు చేనేత, హస్త కళలు రంగంలో 10 జాతీయ అవార్డులు రావడం రాష్ట్రానికి గర్వకారణమని తెలిపారు.ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫున బీసీ సంక్షేమ,చేనేత మంత్రి సవిత, ప్రభుత్వ సలహాదారు సుచిత్ర యెల్ల,శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,హస్త కళ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్,ఆలయ చైర్మన్ కొట్టె సాయిప్రసాద్ కు, పనిముట్లు పంపిణీ కార్యక్రమంలో ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు.చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న పథకాలు నేతన్నల జీవితాల్లో ఆశాభావాన్ని నింపుతున్నాయని పేర్కొన్నారు.చేనేత కార్మిక యూనియన్ ఆధ్వర్యంలో నేతన్నలు ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించి, తమ సమస్యలను పరిష్కరించాలని, అభివృద్ధి కార్యక్రమాలను మరింత విస్తరించాలని కోరారు.ప్రభుత్వం భవిష్యత్తులో కూడా చేనేత, హస్తకళ రంగాలకు మరింత ప్రోత్సాహం అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## నవోదయ ప్రవేశ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన తహసీల్దార్





కోటడిసెంబర్13(శ్రీ చక్ర): నవోదయ ప్రవేశ పరీక్షా కేంద్రాన్ని కోటతాహసిల్దార్‌కటారి.జయ రావు శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా కోట మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జవహర్ నవోదయ పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ పరీక్షలను స్థానిక తహసిల్దార్ కటారి.జయ జయ రావు పరీక్ష కేంద్రానికి వెళ్లి విద్యార్థులు పరీక్షలు రాసే విధానాన్ని పరిశీలించారు.అంతేకాకుండాపరీక్షాకేంద్రంలోని వసతులు, విద్యార్థుల హాజరును తహసీల్దార్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని ఉపాధ్యాయులు కు సూచించారు. నవోదయలో ప్రవేశం కోసం విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ పరీక్షకు హాజరయ్యారు.నవోదయ పరీక్షలకు 129 మంది నమోదు చేసుకోగా వారిలో 43 మంది విద్యార్థులే నవోదయ పరీక్షలకు హాజరయ్యారు.

శ్రీచక్ర

ఆదివారం డిసెంబర్ 14 2025

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### మంత్రి సత్యకుమార్ కు వినతి



కర్నూలు, డిసెంబరు 13(శ్రీచక్ర): ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఏపీడీ, ఏపీవో,జూనియర్ ఇంజనీర్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్ల, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘాల ప్రతినిధులు కర్నూలు నగర పర్యటనకు విచ్చేసిన మంత్రివర్యులు సత్య కుమార్ ని శనివారం కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు తమ ప్రధాన సమస్యలు అయిన ఉద్యోగ భద్రత, వేతన పెంపుతో పాటు పలు సేవా సంబంధిత అంశాలపై మంత్రి సత్యకుమార్ కి వివరించారు. సమస్యలపై సమగ్రంగా స్పందించిన మంత్రి సత్యకుమార్ ప్రభుత్వంలో చర్చించి మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.డ్వామా జేఏసీ చైర్మన్ లక్ష్మన్న మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న ఉపాధి హామీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు దశలవారీగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి సమస్యలు పరిష్కరించుకుంటామని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి, డ్వామా జేఏసీ చైర్మన్ లక్ష్మన్న, ఎపిఓ మధుబాబు, జెఇ మనోహర్ రెడ్డి, టిఎ తిరుమలేష్, కంప్యూటర్ ఆపరేటర్ ఉషా, ఉస్మాన్, రంగస్వామి ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు వివిధ క్యాడర్లకు చెందిన జూనియర్ ఇంజనీర్స్, , టెక్నికల్ అసిస్టెంట్ , కంప్యూటర్ ఆపరేటర్స్ ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘాల జిల్లా మరియు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు

## నకిలీ ఏపీకే ఫైల్స్ తో ప్రజలు జాగ్రత్త

### ఎపికె ఫైల్స్ లింకులను తొందరపడి క్లిక్ చేయకండి:జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు, డిసెంబర్ 13 (శ్రీచక్ర): నకిలీ ఏపీకే ఫైల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఈ చలాన్ పేరుతో వచ్చే మెసెజ్ లు, సందేశాల పట్ల జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ చలాన్ పేరుతో వచ్చే లింక్స్ తొందరపడి క్లిక్ చేయొద్దని సూచించారు. వివిధ సామాజిక మాధ్యమాల్లో ట్రాఫిక్ చాలన్, ఆర్టీఐ చాలన్ .ఏపీకే , ఎచ్చల్లన్ . , పీఎం కిసాన్ .ఏపీ, ఎస్బీఐ రివార్డ్స్ .ఏపీకే అనే పేరుతో వైరల్ అవుతోందన్నారు. ఈ లింక్‌ను క్లిక్ చేసి డౌన్‌లోడ్ చేసుకునే వారి ఫోన్‌లో రహస్య సమాచారాన్ని సైబర్ నేరగాళ్లు చోరీ చేసే ప్రమాదం ఉందన్నారు. ఎపికె ఈ చలాన్ పేరున నేరం చేసే విధానం ముందుగా ఏపీకే ఫైల్ ను పంపుతారు. నమ్మదగిన వాట్సాప్ గ్రూపులలో షేర్ చేస్తారు. ఆ గ్రూపులో ఉన్న సభ్యులు దానిని నమ్మి ఆలోచించకుండా ఏపీకే ఫైల్ ను క్లిక్ చేసి ఇన్స్టాల్ చేస్తారు. వెంటనే …మీ అనుమతి లేకుండా క్రెడిట్ కార్డు నుంచి ఆన్లైన్లో కొనుగోళు జరిగినట్లు మెసేజ్లు వస్తాయి. ఏపీకే ఫైల్ ను మీరు ఇన్స్టాల్ చేస్తే : అది మీ సీఎంఎస్ లను యాక్సెస్ చేయగలదు(ఓటీపీలను తెలుసుకోవచ్చు). మీ బ్యాంక్ అకౌంట్, క్రెడిట్ కార్డు వివరాలను తెలుసుకోవచ్చు. మీ ఫోన్ ను ఓ రిమోట్ మాదిరి సైబర్ నేరగాళ్లు నియంత్రించగలరు. జిల్లా ఎస్పీ జిల్లా ప్రజలకు పలు సూచనలు చేశారు. గుర్తు తెలియని, అనధికార లింక్ లను క్లిక్ చేయకండి. ంఖఐ ఫైల్స్ డౌన్లోడ్ చేయకండి. చిప్ట్రజీబిబ ంజూజూ గ్రూపుల్లో షేర్ చేస్తే వచ్చే మెసేజ్లను గుడ్డిగా నమ్మకండి. నేరగాళ్లు వాటిని అధికారికంగా ఉన్నట్లే మాయ చేసి వాటిని అలా పెడతారు. యాప్స్ ను ఎల్లప్పుడు గూగుల్ ప్లే స్టోర్ నుంచే డౌన్లోడ్ చేయండి. ౹ుఖ అలర్ట్స్ ను ఎనేబుల్ చేసుకోండి. ఏవైనా మీ అనుమతి లేకుండా లావాదేవీలు జరిగినట్లు అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే కార్డును బ్లాక్ చేయండి.ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 కి కాల్ చేయాలని లేదా లిలిలి.ఇఎవతీఇతీతిఎవ.ణనీల.తిని ద్వారా తెలియజేయాలని జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ విజ్ఞప్తి చేశారు.

## సెలవు రోజుల్లో సైతం పన్ను చెల్లింపులు

కర్నూలు, డిసెంబర్ 13 (శ్రీచక్ర): నగరపాలక కార్యాలయంలో సెలవు రోజుల్లో సైతం పన్ను వసూళ్లకు విశేష స్పందన లభిస్తోందని నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు అన్నారు. శనివారం ఆయన పన్ను వసూళ్ల కేంద్రాన్ని పరిశీలించారు. శనివారం రూ.4.47 లక్షల టన్నులు వసూలు అయ్యాయని, ఆదివారం సైతం పన్ను వసూళ కేంద్రం తెరిచే ఉంటుందని మేనేజర్ పేర్కొన్నారు. పన్నుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, నగరాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.



## రేపు 'క్లీన్ & గ్రీన్ సిటీ' స్పెషల్ డ్రైవ్

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**27 జెసిబిలతో ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కల తొలగింపు**

**స్వచ్ఛంద శుభ్రతకు ఇచ్చిన గడువు ముగింపు**

**యజమానులు జరిమానా చెల్లించాకే నిర్మాణ అనుమతులు**



కర్నూలు, డిసెంబరు 13(శ్రీచక్ర): నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా, ఆదివారం ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కల తొలగింపునకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. శనివారం ఆయన క్యాంపు కార్యాలయంలో పారిశుద్ధ్య విభాగ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి నగర పరిధిలోని ఖాళీ స్థలాల్లో, రహదారుల ఇరువైపులా విస్తరించిన పిచ్చి మొక్కలను తొలగించడం జరుగుతుందని, ఆదివారం ఉదయం ప్రజాప్రతినిధులచే డ్రైవ్ ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఏకకాలంలో ఖాళీ స్థలాల శుభ్రతకు ఒకేసారి ప్రత్యేకంగా 27 జెసిబిలను వినియోగిస్తున్నట్లు తెలిపారు. విస్తరిత ప్రాంతాల్లో ఖాళీ స్థలాల సమస్య అధికంగా ఉండటం వల్ల ఆ డివిజన్లకు అధిక సంఖ్యలో జెసిబిలను కేటాయించడం జరిగిందని, ఇప్పటికే పారిశుద్ధ్య సిబ్బంది అపరిశుభ్రంగా ఉన్న ఖాళీ స్థలాలను గుర్తించినట్లు తెలిపారు. ఖాళీ స్థలాల యజమానులకు కొన్ని రోజులుగా పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో, నగరపాలక సంస్థ అధ్వర్యంలో పిచ్చి మొక్కల తొలగింపునకు ఈ స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. జన నివాసాల మధ్యలో ఉన్న ఖాళీ స్థలాల్లో పాములు, తేళ్ల నుంచి ప్రజలకు ముప్పు ఏర్పడటంతో పాటు, దోమలు, పందుల ఆవాసాల కారణంగా ప్రజారోగ్యానికి ముప్పు కలుగుతున్న అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఖాళీ స్థలాల యజమానులకు విధించే జరిమానాను చెల్లించిన తర్వాతనే ఆయా స్థలాలకు వీఎల్‌టీ, భవన నిర్మాణ అనుమతులు, ఆస్తి పన్ను ప్రక్రియ చేపడతామని స్పష్టం చేశారు. ఖాళీ స్థలాల సమస్యకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు ఉంటే స్థానిక శానిటేషన్ కార్యదర్శి, ఇన్‌స్పెక్టర్లను సంప్రదించాలని ప్రజలకు కమిషనర్ సూచించారు.బీ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, శానిటేషన్ ఇంస్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ కు పాలస్తీనా దేశం బెత్లహేము నుంచి అంతర్జాతీయ స్థాయి ఐడియల్ లీడర్ ఆఫ్ ది ఇయర్ 2025 అవార్డు.







కర్నూలు, డిసెంబరు 13(శ్రీచక్ర): పాలస్తీనా దేశానికి చెందిన ఆల్ బస్సాం యూనివర్సిటీ ఆఫ్ కల్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ మరియు బస్సాం ఫోరం ఫర్ కల్చర్ అండ్ ఆర్ట్స్ అంతర్జాతీయ సంస్థ ప్రతి సంవత్సరం అందించే అంతర్జాతీయ స్థాయి అవార్డుల అంతర్జాల సమావేశ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆల్ ఇండియా జనరల్ సెక్రెటరీ, యునైటెడ్ కన్స్యూమర్ రైట్స్ అండ్ లీగల్ రైట్స్ ఫౌండేషన్ రాష్ట్ర చైర్మన్ ,అసోసియేషన్ ఆఫ్ అలియన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ మాజీ అంతర్జాతీయ కౌన్సిల్ చైర్ పర్సన్ ,లయన్స్ ఇంటర్నేషనల్ 316 జిల్లా అడిషనల్ డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ, లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ ప్రతినిధి,నైస్ యూత్ ఫర్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ కు గత 35 సంవత్సరాలుగా చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలకు కార్యక్రమాలకు గుర్తింపుగా అంతర్జాతీయ స్థాయి ఐడియల్ లీడర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును నేడు బస్సాం ఫోరం ఫర్ కల్చర్ అండ్ ఆర్ట్స్ అంతర్జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బస్సం జబ్లాహ్ ,అంతర్జాతీయ సెక్రటరీ జనరల్ డాక్టర్ మహమ్మద్ సౌలి , ఉపాధ్యక్షుడు హబీబా టచంట్ లు అందజేశారు.

## అభివృద్ధి,సంక్షేమం, పారిశ్రామికం, ఆధ్యాత్మికం అన్నింటిలో రాష్ట్రాన్ని అగ్రగామి గా ఉంచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది

**కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలో దేవాలయాలకు పూర్వ వైభవం**

**రాష్ట్రంలో 1058 ఆలయాల పునర్నిర్మాణానికి రూ.846 కోట్లు మంజూరు**

**రాష్ట్ర దేవాదాయ శాఖామాత్యులు ఆనం రామనారాయణరెడ్డి**









కర్నూలు, డిసెంబర్ 13 (శ్రీచక్ర): అభివృద్ధి,సంక్షేమం, పారిశ్రామికం, ఆధ్యాత్మికం అన్నింటిలో రాష్ట్రాన్ని అగ్రగామి గా ఉంచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర దేవాదాయ శాఖామాత్యులు ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం కర్నూలు నగరంలో రూ. 4.25 కోట్ల వ్యయంతో నిర్మించిన దేవాదాయ శాఖ కర్నూలు జోన్ పరిపాలనా కార్యాలయ భవన సముదాయాన్ని ప్రారంభించిన రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి వర్యులు టి.జి భరత్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర దేవాదాయ శాఖామాత్యులు మాట్లాడుతూ రాష్ట్ర దేవాదాయ శాఖ హెడ్ ఆఫీస్ విజయవాడలో గొల్లపూడిలో ఉన్నట్లు గానే, రాయలసీమకు కర్నూలులో ఈ ఆధ్యాత్మిక భవనం ఏర్పాటు చేయడం అత్యంత సంతోషదాయకం అని పేర్కొన్నారు. ఈ కార్యాలయ సముదాయంలో డిప్యూటీ కమిషనర్ కార్యాలయం తో పాటు ఇంజనీరింగ్, తదితర కార్యాలయాలు సముదాయాలు కూడా ఉన్నాయని, నూతన కార్యాలయం కర్నూలు నుండి కాణిపాకం పనిచేస్తుందన్నారు..ఆలయాల్లో పూజా కైంకర్యాలు, ఉత్సవాలు ఆగమ శాస్త్రం ప్రకారం పూజారులు, వేద పండితుల నిర్ణయాల మేరకే జరుగుతాయన్నారు.. పురాతన ఆలయాలు, వాటి కట్టడాలను సంరక్షించే విధంగా ఈ శాఖ పని చేస్తుందని మంత్రి తెలిపారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ప్రకటించిన హామీల్లో దేవాదాయ శాఖలో 98 శాతం నెరవేర్చాం అని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు 2372 మంది అర్చకులకు కనీస వేతనం కింద ప్రతి నెల రూ.15వేలు ఇస్తున్నామన్నారు. వేద విద్య నేర్చుకున్న 599 మంది అర్హులైన వేద పండితులకు సంభావన కింద నెలకు రూ.3 వేలు ఇవ్వడం జరుగుతోందన్నారు..ఆలయాల్లో పని చేస్తున్న నాయీ బ్రాహ్మణులకు రూ. 25 వేల చొప్పున వేతనం ఇస్తున్న ప్రభుత్వం తమది అని మంత్రి పేర్కొన్నారు. ఆలయాల ట్రస్ట్ బోర్డులో పాలకవర్గంలో బ్రాహ్మణుల్లో ఒకరిని, నాయీ బ్రాహ్మణుల్లో ఒకరిని సభ్యులుగా చేర్చేందుకు చట్టం తెచ్చామన్నారు. రాష్ట్రంలో ఉన్న పెద్ద పెద్ద ఆలయాలన్నింటిని టూరిజం సర్క్యూట్ కింద చేర్చి, టెంపుల్ టూరిజం ను రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు… డిప్యూటీ సీఎం, టూరిజం శాఖామంత్రి, దేవాదాయ శాఖ మంత్రుల ఆధ్వర్యంలో టెంపుల్ టూరిజం ను అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని తెలిపారు.. దేవాదాయ ఆస్తులను, ఆలయ భూములను పరిరక్షించేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయిలో కమిటీలు ఏర్పాటుచేసి ఆస్తులను అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు రాష్ట్రంలో 21 ఆలయాల్లో ప్రతినిత్యం అన్నప్రసాద వితరణ జరుగుతోందని, 74 ఆలయాల్లో వారానికి ఒకరోజు, రెండు రోజులు అన్నప్రసాద వితరణ చేస్తున్నామని మంత్రి తెలిపారు. 11 ఆలయాల్లో రాష్ట్ర పండుగలు నిర్వహిస్తున్నామని, ఇందులో వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయాన్ని చేర్చి రాష్ట్ర పండుగలు నిర్వహిస్తున్నామన్నారు. 20 ఆలయాల్లో 3700 గోవులను సంరక్షిస్తున్నామని, మూడు వేద పాఠశాలలు, ఏడు ఆగమ పాఠశాలల్లో 400 మంది విద్యార్థులకు వేదం నేర్పిస్తున్నామని మంత్రి తెలిపారు. ధూపదీప నైవేద్యం కింద 2021 నుండి రూ.5వేల నుండి 10 వేలకు పెంచి రూ.70 కోట్లు ఖర్చు చేస్తున్నామని, 5821 ఆలయాల్లో ప్రతినెల రూ.10 వేల చొప్పున పూజారి అకౌంట్లో ఈ మొత్తాన్ని జమ చేస్తున్నామని మంత్రి వివరించారు.పురాతన ఆలయాల పునర్నిర్మాణం కోసం కామన్ కింద నిధులను మంజూరు చేసి పనులను చేపట్టడం జరుగుతోందన్నారు.. రాష్ట్రంలో 1058 ఆలయాలలో పునర్నిర్మాణ పనులు మరియు గతంలో ఆపేసిన పనులన్నింటికీ రూ. 846 కోట్లు నిధులు మంజూరు చేశామని, ఒకటి, రెండు ఏళ్లలో ఈ పనులన్నీ పూర్తి చేసేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చామని, కూటమి ప్రభుత్వం ఆధ్వర్యం లో దేవాలయాలకు పూర్వ వైభవం వస్తోందని మంత్రి తెలిపారు. కర్నూలు జిల్లాలో 153 ఆలయాల్లో ధూప దీప నైవేద్యాల కోసం రూ.18.36 కోట్లు, ఆలయాల పునర్నిర్మాణ పనుల కోసం రూ.14 కోట్లు, నంద్యాల జిల్లాలో 39 ఆలయాల్లో ధూప దీప నైవేద్యాలకు రూ. 37.8 కోట్లు, ఆలయాల పునర్నిర్మాణం కోసం రూ.50.12 కోట్లు, అనంతపురం జిల్లాలో ధూపదీప నైవేద్యాల కోసం 58.32 కోట్లు, ఆలయాల పునర్నిర్మాణం కోసం రూ. 26.40 కోట్లు మంజూరు చేయడం జరిగిందని మంత్రి వివరించారు.. ×ఘనంగా గోదావరి, కృష్ణా పుష్కరాలురాష్ట్రంలో గోదావరి కృష్ణ పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు..2027 జూన్ 26 నుంచి జూలై ఏడవ తేదీ వరకు 12 రోజుల పాటు గోదావరి పుష్కరాలను నిర్వహించేందుకు ఆగమ పండితులు, వేద పండితులు తేదీలను నిర్ణయించడం జరిగిందని, ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసి.. పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు.. త్వరలో ఈ అంశంపై చీఫ్ సెక్రటరీ, ఇతర శాఖల కార్యదర్శిలు హెచ్ఓడీలతో సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. పుష్కరాల నిర్వహణ లో భాగంగా కోనసీమ, తూర్పుగోదావరి పశ్చిమగోదావరి తదితర ప్రాంతాల్లోని 31 ఆలయాల్లో పనులు మంజూరు చేశామని, వీటిని మొదలుపెట్టడం జరుగుతుందన్నారు. 2028 లో కృష్ణా నది పుష్కరాలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో గోదావరి పుష్కరాలు, కృష్ణా పుష్కరాలు ఘనంగా జరిగాయని, అదే విధంగా ఈ సారి కూడా పుష్కరాలు ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు.

## నారాయణవనంలో చేనేత పనిముట్ల పంపిణీ

నారాయణవనం, డిసెంబర్ 13(శ్రీచక్ర):నారాయణవనంలోని భావనారుషి కల్యాణమండపంలో శనివారం 47 మంది చేనేత కార్మికులకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గారి ద్వారా జాతీయ చేనేత అభివృద్ధి పథకంలోని హెచ్ఎస్ఎస్ అంశం కింద చేనేత పనిముట్ల పంపిణీ జరిగింది.ఈ సందర్భంగా జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి రాచపూటి రమేష్ నారాయణవనం చేనేత క్లస్టర్ ఏర్పాటు, కార్యక్రమాల గురించి సభికులకు వివరించారు. చేనేత నాయకులు సుబ్రమణ్యం మాట్లాడుతూ క్లస్టర్ ద్వారా చేనేత పనిముట్ల పంపిణీ అభినందనీయమని తెలిపారు. జడ్పిటిసి సభ్యులు సుమన్ మాట్లాడుతూ మండలంలోని చేనేత కార్మికులకు చేనేత శాఖ ద్వారా విరివిగా అభివృద్ధి పథకాలను అందించాలని కోరారు. 50 సంవత్సరాలు నిండిన చేనేత కార్మికులకు తప్పనిసరిగా పింఛన్ అందజేయాలన్నారు. ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ నారాయణవనం చేనేత కార్మికులు గతంలో అగ్గిపెట్టలో పట్టే చేనేత వస్త్రాలను తయారుచేశారని, వారికి అపూర్వమైన కళానైపుణ్యం ఉందని కొనియాడారు. చేనేత శాఖ ద్వారా క్లస్టర్ ఏర్పాటు, పనిముట్ల పంపిణీ,అవగాహన కార్యక్రమాలు, యాత్రలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గణేష్, లిడ్క్యాప్ మాజీ చైర్మన్ ఏకాంబరం,ఎడిఓ పృథ్వీరాజ్, వీవర్స్ సర్వీస్ సెంటర్,విజయవాడ టెక్నికల్ ఆఫీసర్ ఢిల్లీబాబు, దాదాపు 200 మంది చేనేత కార్మికులు పాల్గొన్నారు.



# కేసును ఛేదించడం చేతకాక విమర్శలా, వైసీపీ మైనార్టీ అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్,



మార్కాపురం డిసెంబర్ 13 శ్రీ చక్రమార్కాపురంవైయస్వివేకానందరెడ్డి హత్యజరిగిందిటీడీపీహయాంలో....ఇపుడు అధికారంలో ఉన్నది టీడీపీ నాయకత్వంలోని కూటమి సర్కారేనని, అయినా ఇంకా ఈ కేసును ఛేధించలేక కేసులోకి జగన్ ను లాగడం శోచనీయమని వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ శనివారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మార్కాపురం పట్టణ టీడీపీ నాయకులు. వివేకానందరెడ్డి హత్య కేసును జగన్ కు ముడిపెడుతు మాట్లాడటం సిగ్గుమాలిన చర్య అని విమర్శించారు. టీడీపీ నేతలకు చేతనైతే తమ సర్కార్ చేత ఈ కేసు విచారణ పూర్తి చేయించాలని హితువు పలికారు.ఆ పని చేతకాని టీడీపీ నేతలకు అకారణంగా జగన్ పై ఆరోపణలు చేసే నైతికత లేదని సూచించారు. టీడీపీ సర్కార్ చేతకానితనంవల్లే ఈ కేసుఇంకా పరిష్కారంకాలేదన్నారు. చంద్రబాబు నందమూరి ఫ్యామిలీలో ఎన్నో గొడవలు ఉన్నాయని టీడీపీ నేతలు ముందు వాటి గురించి ఆలోచిస్తే బాగుంటుందని, వైయస్ ఫ్యామిలీ గొడవల గురించి మాట్లాడటం మానుకోవాలని సూచించారు. ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకొచ్చే యావత్తు రాష్ట్రాన్ని తన కుటుంబంగా జగన్ చూసుకొన్నారని, అలాంటి వ్యక్తి కుటుంబ సభ్యులకు ద్రోహం చేశాడని టీడీపీ నేతలు ఆరోపించడం వింతగా ఉందన్నారు. ఎవరు మంచివారు ఒక్కసారి మీరు ఆత్మ పరిశీలన చేసుకుంటే బాగుంటుందని సూచించారు. వెన్నుపోట్ల చరిత్ర చంద్రబాబుకు ఉందని, అందర్నీ ప్రేమించే చరిత్ర వైయస్ కుటంభానికి ఉందని ఆయన గుర్తుచేశారు. ఈ విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసన్నారు. టీడీపీ నేతలు చంద్రబాబు కుటుంబ గొడవలు, ఆయన చేసిన వెన్నుపోటు రాజకీయాలను చూసుకొంటే మంచిందని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ సూచించారు.

# జెండర్ సమానత్వం పై అవగాహన ర్యాలీ ఏపిఎం పిచ్చయ్య ఆధ్వర్యంలో



మార్కాపురం డిసెంబర్ 13 శ్రీ చక్రమార్కాపురం రూరల్, డిసెంబర్ 13, మండలంలోని నాయుడు పల్లి గ్రామంలో డిఆర్డిఏ వెలుగు ఎపిఎం పిచ్చయ్య ఆధ్వర్యంలో జండర్ సమానత్వం పై జాతీయప్రచారంలో భాగంగా డ్వాక్రా మహిళలతో కలిసి శనివారం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిముఖ్యఅతిథిగా పాల్గొనిమహిళలతో కలిసి జండర్ సమానత్వం ప్రతిజ్ఞ చేశారు. ఏపీఎం పిచ్చయ్య మాట్లాడుతూ బాల్య వివాహాలు జరిపించకుండా అరికట్టాలని తెలిపారు.ఆడపిల్లలపై వివక్షత చూపించకుండా వారికి విద్యనందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, మార్కాపురం పిఎసిఎస్ అధ్యక్షులు జవ్వాజి రామాంజుల రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు కాకర్ల శ్రీనివాసులు, గ్రామ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వెలుగు ఎల్ సి కే నాగభూషణరావు, వివో ఏలు, డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి బాలినేని కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎం.ఎన్.రెడ్డి కుటుంబ సభ్యులు నిండు నూరేళ్లు.ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి



మార్కాపురం డిసెంబర్ 13 శ్రీ చక్ర మార్కాపురం మాజీమంత్రి,జనసేన రాష్ట్ర నాయకులు,ప్రకాశం జిల్లా టైగర్ బాలినేని శ్రీనివాసరెడ్డి ని హైదరాబాదులోని ఆయన స్వగృహంలో మాజీ డి ఆర్ యు సి సి మెంబర్, బాలినేని అభిమాని ఎమ్ ఎన్ రెడ్డి కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి దృశ్యాలువలు,పూలమాలలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు..బాలినేని శ్రీనివాసరెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో విరాజిల్లి,సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో ఎమ్ ఎన్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# మిస్టరీ ని ఛేధించిన కశింకోట పోలీసులు ......

## ఇన్సూరెన్స్ డబ్బుల కోసం మృతుడి కుటుంబ సభ్యులే హత్యకశిం





కోట, డిసెంబరు 13(శ్రీ చక్ర):కశింకోట పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన అనుమానాస్పద మరణ ఘటనపై దర్యాప్తు కొనసాగించగా, ఈ ఘటన ఇన్సూరెన్స్ డబ్బుల కోసం మృతుడి కుటుంబ సభ్యులే చేసిన హత్యగా పోలీసులు గుర్తించారు.ప్రధాన నిందితుడు తీవ్ర అప్పుల్లో కూరుకుపోయి ఉండటంతో, ఆ అప్పులు తీర్చుకోవాలనే ఉద్దేశంతో మృతుడి పేరుమీద అనేక ఇన్సూరెన్స్ పాలసీలు చేయించి, మృతుడిని హత్య చేసి, ఆ ఘటనను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించి ఇన్సూరెన్స్ డబ్బులు పొందాలని పథకం వేసుకున్నట్టు దర్యాప్తులో తేలింది.మృతుడి : కుర్రు నారాయణమూర్తి( 54) కొత్తపల్లి గ్రామం, కాసింకోటమండలం,అనకాపల్లి జిల్లా. పేరుమీద తీసుకున్న ఇన్సూరెన్స్ పాలసీలు: పథకం ప్రకారం నిందితులు మృతుడి పేరుమీద క్రింది ఇన్సూరెన్స్ పాలసీలు తీసుకున్నారు:1. ఎల్ ఐ సి ఇన్సూరెన్స్ పాలసీలు ? ?5,00,0002. పోస్ట్ ఆఫీస్ ఇన్సూరెన్స్ పాలసీ ? ?8,00,0003. ఎస్ బి ఐ జనరల్ ఇన్సూరెన్స్ (ఆక్సిడెంట్ పాలసీ) ? ?40,00,0004.హెచ్ డి ఎఫ్ సి లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ ? ?20,00,0005. శ్రీరామ్ లైఫ్ / జనరల్ ఇన్సూరెన్స్ పాలసీ ? ?10,00,0006. బజాజ్ అలయాంజ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ ? ?5,00,0007. సాగర్ సిమెంట్ కంపెనీ ద్వారా కల్పించబడిన జీపీయే పాలసీ ? ?20,00,000?? మొత్తం పొందాలని పథకం వేసుకున్న ఇన్సూరెన్స్ మొత్తం: సుమారు ?1.08 కోట్లు.నిందితులు మృతుడిని హత్య చేసి, ఆ ఘటనను తెలియని వాహనం ఢీకొన్న రోడ్డు ప్రమాదంగా చూపించి, ఇన్సూరెన్స్ కంపెనీల నుంచి క్లెయిమ్ పొందాలని పథకం వేశారు. ఇందులో భాగంగా కుటుంబ సభ్యులను మరియు పోలీసులను తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నించారు. ఇన్క్వెస్ట్ మరియు పోస్ట్మార్టం అనంతరం గాయాల స్వభావంపై కశింకోట పోలీసులకు అనుమానం ఏర్పడింది. తదనంతరం టవర్ డంప్, కాల్ డేటా, సీసీటీవీ ఫుటేజ్ వంటి సాంకేతిక ఆధారాల ఆధారంగా దర్యాప్తు చేయగా కశింకోట సీఐ మరియు ఎస్ ఐ , నిందితుల పాత్ర వెలుగులోకి వచ్చింది. విచారణలో నిందితులు నేరాన్ని అంగీకరించారు. ప్రస్తుతం కేసులో చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నారు దర్యాప్తులో నిందితులు ఇన్సూరెన్స్ డబ్బుల కోసం మృతుడిని హత్య చేయాలనే ఉద్దేశంతో ముందుగానే పథకం వేసుకున్నట్టు తేలింది. పథకం ప్రకారం మృతుడి పేరుమీద అనేక ఇన్సూరెన్స్ పాలసీలు తీసుకుని, మృతుడి మరణాన్ని ప్రమాదంగా చూపించి ఆ మొత్తాన్ని క్లెయిమ్ చేయాలని నిర్ణయించారు.ఘటన రోజు నిందితులు మృతుడిని పథకం ప్రకారం ఒంటరిగా తీసుకెళ్లి దాడి చేసి తీవ్ర గాయాలు కలిగించారు. అనంతరం మృతుడి మోటార్ సైకిల్ను రోడ్డుపై ఉంచి, తెలియని వాహనం ఢీకొన్న ప్రమాదంగా చూపిస్తూ కుటుంబ సభ్యులు మరియు ఇతరులను తప్పుదారి పట్టించారు. ఈ విధంగా హత్యను ప్రమాదంగా మలచి ఇన్సూరెన్స్ డబ్బులు పొందాలనే ప్రయత్నం చేశారు.శవ పంచనామా మరియు పోస్ట్మార్టం అనంతరం చనిపోయిన వ్యక్తి యొక్క గాయాల స్వభావంపై మరియు కుటుంబ సభ్యులు కదలికపై అనుమానంప ఏర్పడింది. తదుపరి సాంకేతిక ఆధారాలు మరియు విచారణలో నిందితుల కుట్ర వెలుగులోకి వచ్చి కేసు గుర్తించబడింది. ఇంత తొందరగా కేసు చేదించిన కసింకోట పోలీసు వారిని అనకాపల్లి జిల్లా ఎస్పీ మరియు సబ్ డివిజనల్ డిఎస్పి అభినందించారు.

# అటల్ మోదీ.యాత్రను విజయవంతం చేయండి

## రాష్ట్ర.బీజేపీ.రాష్ట్రమీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి పిలుపు



మార్కాపురం డిసెంబర్ 13 శ్రీ చక్రమార్కాపురం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ గారి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దిగ్విజయంగా కొనసాగుతున్న “అటల్ ? మోదీ సుపరిపాలన యాత్ర” ఈ నెల 15వ తేదీన ప్రకాశం జిల్లా ఒంగోలు పట్టణంలోకి ప్రవేశించనుంది. ఈ సందర్భంగా నిర్వహించనున్న బస్సు యాత్ర కార్యక్రమానికి ప్రజలు, ఎన్డీఏ కూటమి(బీజేపీ, టీడీపీ, జనసేన) నేతలు, కార్యకర్తలు, హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఇప్పటికే పలు జిల్లాల్లో పూర్తి చేసుకున్న బస్సు యాత్ర ద్వారా పీవీఎన్ మాధవ్ .. అటల్ మోదీ సుపరిపాలనను విస్తృతంగాప్రజల్లోకితీసుకెళుతున్నారని తెలిపారు. ఒంగోలులో జరుగనున్న ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తునవిజయవంతంచేయాలన్నారు. మాజీ ప్రధాని భారతరత్న శ్రీ అటల్ బిహారి వాజపేయి గారి సుపరిపాలన దృక్పథాన్ని మరింత విస్తృతంగా కొనసాగిస్తూ, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందన్నారు. అటల్ ? మోదీ ప్రభుత్వాల సంకల్పాలు, ప్రజలకు అందించిన విజయాలను నేరుగా ప్రజల వద్దకు తీసుకెళ్లడమే ఈ యాత్ర ప్రధాన లక్ష్యమని తెలిపారు. అటల్ ? మోదీ పాలనలో దేశవ్యాప్తంగా జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలు, గ్రామీణ రోడ్ల నిర్మాణంతో మౌలిక సదుపాయాలు గణనీయంగా మెరుగయ్యాయని చెప్పారు. ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన, భారత్‌మాల, సాగర్‌మాల వంటి పథకాల ద్వారా రవాణా వ్యవస్థ బలోపేతం అయ్యిందన్నారు. అలాగే డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా వంటి కార్యక్రమాల ద్వారా పరిశ్రమలకు ఊతమిచ్చి, పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు పెరిగాయని వివరించారు. వ్యవసాయ రంగంలో ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, పంటల బీమా పథకం ద్వారా రైతులకు భరోసా కల్పించామని, సామాజిక రంగంలో ఆయుష్మాన్ భారత్, ఉజ్వల, జల జీవన్ మిషన్ వంటి పథకాలతో కోట్లాది మంది పేదల జీవితాల్లో మార్పు తీసుకువచ్చారని తెలిపారు. దేశ రక్షణ రంగంలో స్వదేశీ ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇచ్చి, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంతో పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు మరింత విస్తరించాయని తెలిపారు. అభివృద్ధి ప్రతీకగా నిలిచే ఈ అటల్ ? మోదీ సుపరిపాలన యాత్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రజల మద్దతుతో దేశాన్ని మరింత శక్తివంతంగా ముందుకుతీసుకెళ్లాలనేసంకల్పంతో ఈ యాత్ర కొనసాగుతోందని ఏపి బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.

# శ్రీరాముడి జీవనమే మానవాళికి ఆదర్శం: డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, తి.తి.దే.

## ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు







కొలిమిగుండ్ల, డిసెంబర్ 13 (శ్రీచక్ర): శ్రీరాముడి జీవనమే సర్వమానవాళికీ ఆదర్శమని, ఆదర్శజీవనానికీ, అన్యోన్యతకు, శ్రీమద్రామాయణం ఆదర్శంగా నిలుస్తుందని, ఆదర్శవంతమైన జీవన విధానం నెలకొనాలంటే శ్రీరామాయణంలోని ప్రతి పాత్రనూ అధ్యయనం చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో కొలిమిగుండ్ల మండలం, ఎర్రగుడి గ్రామంలో వెలసిన శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం నందు గత ఐదు రోజులుగా జరుగున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మూడు రోజులపాటు స్థానిక భజన మండలి చేసిన భజనలు, ధర్మప్రచారకులు నిత్యతృప్తదాస్ చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ముగింపు సందర్భంగా వేదపండితులు నంద్యాల నాగసాయి వరకుమార్ శర్మ ఆధ్వర్యంలో కృష్ణ యజుర్వేద పండితులు ఎన్. నాగసాయి శ్రవన్ కుమార్ శర్మ, ఎన్.నాగసాయి మణికంఠేశ్వర శర్మ, మహిళలందరితో గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు వేదోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ చైర్మన్ గుండంబాల సుబ్బారెడ్డి, ఎగ్గోనిరామసుబ్బారెడ్డి, హార్మోనిష్టు కాతా గోపాల్ రెడ్డి, మోటాటి సుంకిరెడ్డి, లలితమ్మ, కాతా విజయలక్ష్మీ, దాసరి ఉమా, మద్దిలేటి, రమణారెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వైసీపీ ఎమ్మెల్యే తాడిపత్రి చంద్రశేఖర్ వ్యాఖ్యలను తీవ్రంగ ఖండించెన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ సయ్యద్ సాదిక్




మార్కాపురం డిసెంబర్ 13 శ్రీ చక్రమార్కాపురం తాటిపర్తి చంద్రశేఖర్ మిమ్మల్ని ఎమ్మెల్యేగా ఎన్నుకున్న నియోజకవర్గ ప్రజల అభివృద్ధికి పాటుపడాలని తప్ప, టీవీల ముందు కూర్చుని నోటికొచ్చినట్టు మాట్లాడమని కాదని, గుర్తుంచుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ సయ్యద్ సాదిక్ హెచ్చరించారు. మార్కాపురం పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న ఒక టీవీ ఛానల్ లో ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, మా జనసేన పార్టీ అధినేత, ఆంధ్ర ప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై నోరు పారేసుకోవడం పై ఆయన ఘాటుగా స్పందించారు. అసెంబ్లీకి కూడా వెళ్లకుండా చానళ్లకే పరిమితమైన నీకు ఎవరు ఏమి అభివృద్ధి చేస్తున్నారో ఎలా తెలుస్తుందని ప్రశ్నించారు. తన పదవికి వన్నె తెచ్చే విధంగా ఆయన శాఖలో ప్రక్షాళన దిశగా సమీక్షలు నిర్వహించి, ఎంతో మందికి పదోన్నతులు కల్పిస్తూ ఉద్యోగుల అభివృద్ధికి సైతం పాటు పడుతున్నారని గుర్తు చేశారు. అంతేకాకుండా మా అధినేత ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ఏ రోజు నిర్లక్ష్యం చేయకుండా ప్రజల అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తూ ఎన్నో వెనుకబడిన గిరిజన ప్రాంతాలలో వారి అవసరాలను గుర్తించి, రోడ్లు, కరెంటు,ఎప్పటికప్పుడు తీరుస్తూ, ప్రజల మన్ననలు పొందుతున్నారని తద్వారా జీర్ణించుకోలేక ఈ విధమైనటువంటి వ్యక్తిగత విషయాలపై, తప్పుడు ఆరోపణలు, మాటలు మాట్లాడడం మంచి పద్ధతి కాదని సూచించారు. ఇప్పటికైనా మా అధినేత పై నోరు పారేసుకోవడం మానుకోవాలని, లేదంటే జన సైనికులు నిన్ను వదిలిపెట్టరని ఆంధ్రప్రదేశ్ మైనార్టీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాదిక్ హెచ్చరించారు.ఈ పాత్రికేయుల సమావేశంలో జనసేన నాయకులు పేరూరి రమేష్, షేక్ కాశింవలి సోను, దూదేకుల కాసిం, షేక్ హుస్సేన్ పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు మాటే శాసనం

## రెవిన్యూ డివిజన్ పై వైసీపీ చౌకబారు రాజకీయాలు ఉనికి కోసమే ప్రజల్లో అలజడి సృష్టిస్తున్నారు వైసీపీ తీరుపై కూటమి నాయకులు ఫైర్



రామచంద్రపురం, డిసెంబర్ 13( శ్రీచక్ర)రామచంద్రపురం రెవిన్యూ డివిజన్, సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయం యధాతథంగా కొనసాగుతుందని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చినా వైసీపీ నాయకులు చౌకబారు రాజకీయాలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని, ప్రజలు నమ్మేస్థితిలో లేరని మంత్రి సుభాష్ తండ్రి సత్యం ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సత్యంతో పాటు, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవిల్లి శివ, ఎస్ కే పి పి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు, కంచుమర్తి బాబురావు, కాటే సుబ్రహ్మణ్యంలు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ విషయమై రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సీఎంను రెండుసార్లు కలిసి స్పష్టమైన హామీ తీసుకున్నప్పటికీ వైసీపీ వాళ్ళు ప్రజలను తప్పుదారి పట్టిస్తూ నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. మా నాయకుడు చంద్రబాబు మాట తప్పే వాడు కాదని, ఈ విషయమై ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని వివరించారు. వైసిపి వాళ్లు తమ ఉనికిని కాపాడుకునే ప్రయత్నంలో భాగంగానే ఈ తరహా క్రియలకు పాల్పడుతున్నారని విమర్శించారు. రామచంద్రపురం సబ్ డివిజన్ తరలిపోతుందని వైసిపి వాళ్లకు ఎవరు చెప్పారో చెప్పాలని సవాల్ విసిరారు. కూటమి నాయకులు కంచుమర్తి బాబురావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమాన్ని, మంత్రి సుభాష్ నియోజకవర్గానికి చేస్తున్న ప్రగతి కోసం మాట్లాడలేక ఉనికిని కాపాడుకోవడానికి అబూత కల్పన ప్రచారం చేస్తున్నారని,రామచంద్రపురం డివిజన్ తరలిపోతే తన పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేశారు. మంత్రి సుభాష్ పాలన చూసి వైసీపీ నాయకులే టిడిపి పార్టీలోకి పెద్ద ఎత్తున జాయిన్ అవుతున్నారన్న విషయం మర్చిపోయారా అని ప్రశ్నించారు. పట్టణ అధ్యక్షులు ఉండవెల్లి శివ మాట్లాడుతూ జిల్లాల విభజన చేసింది వైసీపీ పార్టీ కాదా దీనికి సమాధానం చెప్పాలి అంటూ విమర్శించారు. ఈ పరిస్థితికి కారణం వైసిపి అని, రాజకీయ స్వలాభం కోసం డ్రామాలు ఆడుతున్నారన్నారు. ఎస్కేపి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాట్లాడుతూ వైసిపి అసత్య ప్రచారం మానుకోవాలని, లేకుంటే ప్రజలు తగువిధంగా బుద్ధి చెబుతారని మండిపడ్డారు. కాటే సుబ్రమణ్యం మాట్లాడుతూ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూ రాజకీయం చేయడం తగదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏబీసీ మోడరన్ ప్రైమరీ స్కూల్ లో ఉత్సాహంగా విద్యార్థుల తల్లులకు ఆటల పోటీలు



రామచంద్రపురం, డిసెంబర్ 13(శ్రీచక్ర)రామచంద్రపురం ముచ్చిమిల్లిలో ఉన్న ఏబీసీ మోడరన్ ప్రైమరీ స్కూల్ నందు శనివారం విద్యార్థుల తల్లులకు ఆటల పోటీలు సందడిగా జరిగాయి. ఈ సందర్భంగా మదర్స్ పలు పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ ఎ. రమాదేవి మాట్లాడుతూ... నిత్యం బిజీగా ఉండే మదర్స్ కి ఆటవిడుపుగా ప్రతీ సంవత్సరం ఈ విధంగా గేమ్స్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన వచ్చిందని రమాదేవి పేర్కొన్నారు.అనంతరం మోడరన్ అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు మాట్లాడుతూ విద్యార్థుల తల్లులకు గేమ్స్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. మోడరన్ ప్రైమరీ స్కూల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన భారతి పాఠశాలలో సప్తశక్తి సంగమం.



రామచంద్రపురం, డిసెంబర్ 13( శ్రీచక్ర)రామచంద్రపురంలో గల విజ్ఞాన భారతి పాఠశాలలో సప్తశక్తి సంగమం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య వక్తగా ఆరాధి సాయికిరణ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా బి .పద్మావతి ,ఆర్ .రుక్మిణిని ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా సమాజంలో మహిళతో పాత్ర గురించి మహిళల యొక్క గొప్పతనం గురించి వివరించారు.ముఖ్య అతిథి మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి విచ్చేసారు.రుక్మిణి ముని ,బి పద్మావతి , జయలక్ష్మి ,విజ్ఞాన భారతి పూర్వం అధ్యాపకులు మహిళా మాతృమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ సిటీగా మారనున్న కర్నూలు- మాజీ ఎంపి టీజీ వెంకటేష్

కర్నూలు , డిసెంబర్ 13 (శ్రీచక్ర): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే కర్నూలు నగరం మెడికల్ సిటీగా మారబోతోందని మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ అన్నారు. కర్నూలులో ఏర్పాటవుతున్న ఆసుపత్రులను చూస్తే ఎవరికైనా ఈ అభిప్రాయం కలుగుతుందని ఆయన అన్నారు. బుధవారపేటలో నూతనంగా నిర్మించిన బ్రెయిన్ అండ్ స్పైన్ సెంటర్ ను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ వైద్య సేవల రంగంలో కర్నూలు నగరం అగ్రగామిగా మారుతోందని అన్నారు. రాయలసీమతో పాటు, పొరుగున ఉన్న తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుండి నిత్యం వేలాది రోగులు చికిత్స కోసం కర్నూలుకు వస్తుంటారని , కర్నూలుకు వెళితే ఎంతటి జబ్బుకైనా చికిత్స లభిస్తుందనే అభిప్రాయం ప్రజల్లో ఉందని ఆయన అన్నారు. యువ వైద్యుల సారథ్యంలో ప్రారంభించిన బ్రెయిన్ అండ్ స్పైన్ సెంటర్ దినదినాభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశంలోని పెద్ద నగరాల్లో లభించే వైద్య సౌకర్యాలన్నీ కర్నూలులో లభిస్తున్నాయని అన్నారు. న్యూరాలజిస్టులు డా. హేమంత్ కుమార్, డా. రాఘవేంద్ర మాట్లాడుతూ తమ ఆసుపత్రిలో రాయలసీమలో ఎక్కడా లేని అత్యాధునిక సౌకర్యాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యూరాలజిస్ట్ డా. డబ్ల్యూ సీతారామ్ తదితరులు పాల్గొన్నారు.



## క్లాస్ రూమ్లో వివేకానంద హైస్కూల్ విద్యార్థిని మృతి కళ్ళు తిరిగి కుప్పకూలిన విద్యార్థిని సిరి





రామచంద్రపురం, డిసెంబర్ 13 (శ్రీచక్ర)రామచంద్రపురం రత్నంపేటలో గల వివేకానంద హైస్కూల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని నల్లమిల్లి సిరి అకస్మికంగా మృతి చెందింది. ఈమేరకు శనివారం హైస్కూల్లో మొదటి పిరుడులో క్లాస్ రూమ్ నందు పాఠ్యాంశాలు చెబుతుండగా ఒక్కసారిగా సిరి బెంచి మీద నుండి కళ్ళు తిరిగి నేలపై కుప్పకూలింది. దీంతో సహస్ర విద్యార్థులు, ఉపాధ్యాయులు స్పందించి నేలమీద పడి పోయిన సిరిని లేపెందుకు ప్రయత్నం చేసారు . అయితే విద్యార్థిని సిరిమాత్రం స్పందించకపోవడంతో హూటాహూటీన దగ్గరలోగల ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించి నప్పటికే సిరి మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. దీంతో విషయం తెలిసిన రామచంద్రపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అత్యంత బాధాకరంపీ.డీ.ఎస్.యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూరామచంద్రపురం పట్టణంలో వివేకానంద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో పదో తరగతి చదువుతున్న, పసలపూడి గ్రామానికి చెందిన నల్లమిల్లి వెంకటరెడ్డి, సుజాతల కుమార్తె నల్లమిల్లి సిరి పాఠశాల సమయంలోనే అనారోగ్య కారణంగా అకస్మాత్తుగా బెంచ్‌పై నుంచి నేలపై పడిపోవడంతో ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ తీవ్రవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు.స్కూల్ సమయంలోనే ఈ దుర్ఘటన చోటుచేసుకుందని, వెంటనే పాఠశాల యాజమాన్యం, సిబ్బంది విద్యార్థినిని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినప్పటికీ అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారని తెలిపారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.ఈ ఘటన విషయం తెలిసిన వెంటనే పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ ఏరియా ఆసుపత్రికి చేరుకుని మృతదేహాన్ని సందర్శించి, విద్యార్థిని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. చిన్న వయసులోనే ఒక విద్యార్థిని ప్రాణాలు కోల్పోవడం సమాజానికే తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.విద్యార్థులపై వత్తిడి కూడా ఒక కారణమే: సిద్దునేటి విద్యా వ్యవస్థలో, ముఖ్యంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, దాని ఫలితంగా ఇలాంటి విషాద సంఘటనలు జరుగుతున్నాయని సిద్దు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల మానసిక, శారీరక ఆరోగ్యంపై పాఠశాల యాజమాన్యాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అలాగే తల్లిదండ్రులు కూడా పిల్లల ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉందని బి. సిద్ధూ సూచించారు.మృతిచెందిన విద్యార్థిని నల్లమిల్లి సిరి కుటుంబాన్ని ప్రభుత్వం విధాలా ఆదుకోవాలని. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వము, విద్యాశాఖ తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## 12 ప్యాకేజీలుగా అమరావతి రింగ్ రోడ్డు

గుంటూరు, డిసెంబర్ 13, ఏపీ రాజధాని అమరావతికి మణిహారంగా భావిస్తున్న అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంపై మరో అప్ డేట్ వచ్చింది. అమరావతి ఓఆర్ఆర్ ఐదు జిల్లాల పరిధిలో నిర్మిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయా జిల్లాల 3ఏ వివరాలకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఆమోదం తెలిపింది. ఎన్టీఆర్ జిల్లా మినహా మిగతా నాలుగు జిల్లాల 3ఏ వివరాలకు ఔఊంఎ, మంత్రిత్వ శాఖలు ఆమోదం తెలిపాయి. ఎన్టీఆర్ జిల్లా వివరాలు కూడా ఆమోదం పొందితే అభ్యంతరాలు తెలుసుకునేందుకు పత్రికా ప్రకటన జారీ చేస్తారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజధాని అమరావతి చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు కు సంబంధించి కీలక అప్ డేట్ వచ్చింది. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం ఐదు జిల్లాల పరిధిలో చేపడుతున్న సంగతి తెలిసిందే. అయితే అన్ని జిల్లాల నుంచి 3ఏ ప్రతిపాదనలు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ వద్దకు చేరాయి. దీంతో అన్ని జిల్లాలకు సంబంధించిన 3ఏ నోటిఫికేషన్ వివరాలను జాతీయ రహదారుల సంస్థ అధికారులు పోర్టల్‌లో నమోదు చేశారు. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డును గుంటూరు. కృష్ణా, ఏలూరు, పల్నాడు, ఎన్టీఆర్ జిల్లాల పరిధిలో నిర్మించనున్నారు. ఆయా జిల్లాలకు సంబంధించిన 3ఏ వివరాలు ఇప్పటికే ఢిల్లీకి చేరాయి. ఎన్టీఆర్ జిల్లా వివరాలు మినహా మిగతా నాలుగు జిల్లాల 3ఏ వివరాలకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ, రోడ్లు,ఉపరితల రవాణా మంత్రిత్వ శాఖ ఆమోదించాయి. ఎన్టీఆర్ జిల్లా వివరాలకు కూడా ఆమోదం లభిస్తే.. అభ్యంతరాలు తెలుసుకునేందుకు పత్రికా ప్రకటన జారీ చేస్తారు. సాధారణ ప్రజలు, ఆయా సర్వే నంబర్లలో ఉన్నవారి నుంచి ఏవైనా అభ్యంతరాలు వ్యక్తమయితే.. జేసీ విచారణ జరుపుతారు. అభ్యంతరాలు లేకపోతే అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు భూసేకరణ ప్రక్రియ చేపట్టే అవకాశాలు ఉన్నాయి.మరోవైపు అమరావతి ఔటర్ రింగ్ రోడ్డును 190 కిలోమీటర్ల మేర ఆరు వరుసలుగా నిర్మించనున్నారు, ప్రాజెక్ట్ వ్యయం రూ.24,791 కోట్లుగా అధికారులు అంచనా వేశారు. ఐదు జిల్లాల పరిధిలోని 23 మండలాలలో ఉన్న 121 గ్రామాల మీదుగా అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు వెళు తోంది. అలాగే కోల్‌కతా- చెన్నై నేషనల్ హైవే నుంచి ఓఆర్ఆర్‌కి దక్షిణం, తూర్పు దిశల మధ్యలో రెండు లింక్ రోడ్లు నిర్మిస్తారు.చెన్నై- కోల్‌కతా నేషనల్ హైవేలో.. విజయవాడ బైపాస్ మొదలయ్యే కాజ వద్ద నుంచి తెనాలి వద్ద ఉన్న.. నందివెలుగు వరకు 17 కిలోమీటర్ల మేర అనుసంధాన రహదారిని నిర్మించనున్నారు.

## సరైన.అవగాహనతో.అభ్యసించాలి జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో



మార్కాపురం డిసెంబర్ 13 శ్రీ చక్రమార్కాపురం పట్టణంలోని జ్ఞానశ్రీ ఐఐటీ, జేఈఈ, నీట్ కోచింగ్ సెంటర్ లో “బాగా చదవండి – పరీక్షలకు సిద్ధం కండి” అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ఆరోగ్య కన్వీనర్ డాక్టర్ బి శరత్ మాట్లాడుతూ రానున్న సరైన అవగాహనతో చదివి, రానున్న పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించేలా ప్రతి ఒక్కరు సన్నద్ధం కావాలన్నారు. అభ్యసనలోని సందేహాలను ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి ఏనుగుల రవికుమార్ మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని కోరారు. జ్ఞానశ్రీ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మిరియాల మల్లికార్జునరావు మాట్లాడుతూ గత సంవత్సరం నాలుగు ఉచిత మెడికల్ సీట్లను తమ కోచింగ్ సెంటర్విద్యార్థులుసాధించారన్నారు. ఈ కార్యక్రమంలో జువాలజీ అధ్యాపకురాలు కావ్య తదితరులు పాల్గొన్నారు.

## బాలుర ఉన్నత పాఠశాల నందుప్రశాంతంగా ముగిసిన నవోదయ 6 తరగతి ప్రవేశ పరీక్ష



మార్కాపురం డిసెంబర్ 13 శ్రీ చక్రమార్కాపురం జవహర్ నవోదయ ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష మార్కాపురం కేంద్రంగా 5 పరీక్ష కేంద్రాలలో చక్కటి వసతుల మధ్య , ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం జరిగింది.ఇందులో జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాల నందు 240 మంది విద్యార్థులకు గాను 143 మంది, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు 240 మంది విద్యార్థులకు గాను 129, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయవరం నందు 240 మందికి గాను 130 మంది, ఏపీ సోషల్ వెల్ఫేర్ పాఠశాల నందు 240 మందికి గాను 133 మంది, సెయింట్ ఆన్స్ పాఠశాల నందు 196 మందికి 111 మంది విద్యార్థులు హాజరవ్వడం జరిగింది ఆయా పాఠశాలల చీఫ్ లుగా మునగాల చంద్రశేఖర్ రెడ్డి, వి.శ్రీదేవి, టి. రామకృష్ణ, పి.వి రమణ, మరియు ఎస్. నాగేశ్వరరావు వ్యవహరించగా సెంటర్ లెవెల్ ఆఫీసర్లుగా ఎస్ వేణు, స్వాతి, డి.రామారావు, జె. నాగయ్య, మరియు ఏ.ప్రభాకర్ రెడ్డి లు వ్యవహరించారు.పరీక్షా కేంద్రాలను జే ఎన్ వి ప్రకాశం-2 ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, మార్కాపురం మండల విద్యాశాఖ అధికారి కె.శార్వాణి మరియు మార్కాపురం మున్సిపల్ కమిషనర్ నారాయణ రావు పరిశీలించడం జరిగింది.

## రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీలకు నలుగురు ఎంపిక



కోట :డిసెంబర్ 13 (శ్రీ చక్ర)కోట మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుచున్న నలుగురు విద్యార్థులు ఎనర్జీ కన్వెన్షన్ పై జరిగిన జిల్లా స్థాయి పోటీలలో ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా ఎం మనస్విని,ఐ.సాయి కీర్తి, ఎమ్.అభిజ్ఞ,పి. గాయత్రి అనే విద్యార్థినీలు ఆయా పోటీల్లో ద్వితీయ బహుమతులను సాధించారు. ప్రస్తుతం ఎంపికైన విద్యార్థులకు 17వ తేదీన రాష్ట్రస్థాయిలో పోటీలు ఉంటాయని కోట మండల విద్యాశాఖ అధికారి దారా. మస్తానయ్య తెలిపారు.

## సర్పంచ్ సతీష్ రావుకు సినీ రంగస్థల నటి సరోజ పరామర్శ

రామచంద్రపురం, డిసెంబర్ 13(శ్రీచక్ర)రామచంద్రపురం మండలం హసన్ బాద సర్పంచ్, బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యదర్శి నాగిరెడ్డి సతీష్ రావు నాగిరెడ్డి సతీష్ రావు తల్లి పరమపదించిన సందర్భంగా సినీ రంగస్థల నటి, ద్రాక్షారామ నాటక కళా పరిషత్ ప్రధాన కార్యదర్శి ద్రాక్షారామ సరోజ, పరిషత్ సభ్యులు సర్పంచ్ స్వగృహంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అలాగే జగన్నాయకులపాలెం సర్పంచ్ అనిశెట్టి రామకృష్ణ,కుందూరు గ్రామం పామర్తి నారాయణమూర్తి (బాబి) ఎర్రంశెట్టి వీర వెంకట సత్యనారాయణ రామరాజు, పాతకోట శ్రీను,కొంకుదురు సత్తిరాజు, బిజెపి నాయకులు దొంతంశెట్టి ఓం ప్రకాష్, ఆర్ ఎస్ ఎస్ నాయకులు వీరభద్రరావు,హనుమంతరావు, చినబాబు, వార్డు సభ్యులు కత్తుల బాలకృష్ణ,కొండాయపాలేపు వీరబాబు, గ్రామస్థులు సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావును పరామర్శించారు.



# ఈ 8 రకాల పానీయాలలో ఏ ఒక్కటి తాగినా మీకు గాఢంగా నిద్రపడుతుంది



మనలో చాలా మంది నిద్ర లేమితో బాధపడుతున్నారు. ఒక వ్యక్తికి తగినంత నిద్ర రాకపోతే, అది అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. దీనికి ప్రధాన కారణం పేలవమైన జీవనశైలి మరియు ఒత్తిడి.మీరు నిద్ర సమస్యతో బాధపడుతూ, దానిని గమనించకుండా వదిలేస్తే, అది పెద్ద పరిణామాలను కలిగిస్తుంది. కాబట్టి మీకు నిద్రించడానికి ఇబ్బంది ఉంటే, దాన్ని పరిష్కరించడానికి ప్రయత్నించండి.నిద్ర ప్రాముఖ్యతను వైద్యులు మరియు ఆరోగ్య నిపుణులు మనకు నొక్కి చెబుతున్నా, చాలా తరచుగా మనం దానిపై రాజీ పడటం లేదు. అర్ధరాత్రి వరకు టీవీ చూడటం, మొబైల్ వాడటం, ఒత్తిడి, పని లేదా నిద్ర పట్టకపోవడం ఇలా అనేక కారణాల వల్ల చాలా మంది నిద్రలేమి సమస్యతో బాధపడుతుంటారు.రాత్రి సమయంలో మంచి నిద్ర పొందడానికి మీకు సహాయపడే కొన్ని పానీయాలు ఇక్కడ ఉన్నాయి. అదృష్టం కొద్దీ ఈ పానీయాలను సాధారణ పదార్థాలతో నిద్రకు సహాయపడే పానీయాలను తయారు చేయవచ్చు. కాబట్టి మీరు రాత్రి సమయంలో నిద్ర పట్టనప్పుడు ఈ పానియాల్లో ఏ ఒక్కదానిని త్రాగినా చాలు మీకు బాగా గాఢంగా నిద్ర పడుతుంది.వెచ్చని పాలువెచ్చని పాలునిద్రించడానికి ముందు గోరువెచ్చని పాలు త్రాగడం పురాతకాలం నుండి వస్తున్న సంప్రదాయం. ఇది మంచి నిద్రను పొందడానికి సహజమైన నివారణగా పనిచేస్తుంది. పాలలో ఉండే ట్రిప్టోఫాన్ అని పిలువబడే అమైనో ఆమ్లాన్ని కలిగి ఉంటుంది, పాలను త్రాగినప్పుడు ఇది మెలటోనిన్ అనే హార్మోన్‌గా మార్చబడుతుంది, ఇది మీ సహజ నిద్ర స్థితిని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఒత్తిడి మరియు నిద్రలేమి వంటి నిద్ర రుగ్మతలను ఎదుర్కోవడం ద్వారా మెలటోనిన్ నిద్రను ప్రోత్సహిస్తుంది. పాలు వెచ్చగా ఉండటానికి కారణం అది గొంతు మరియు శరీరంలోని మిగిలిన భాగాలకు ఓదార్పునిస్తుంది.చమోమిలే టీచమోమిలే టీంటను తగ్గించడం మరియు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడం వంటి ఆరోగ్య ప్రయోజనాల గురించి గొప్పగా చెప్పుకోవడమే కాకుండా, చమోమిలే టీ నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. రోజూ చమోమిలే టీ తాగే వారు నిద్ర లోపం శారీరక లక్షణాలు గణనీయంగా మెరుగుపడ్డాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ప్లస్ పాయింట్ ఏమిటంటే, చాలా టీల మాదిరిగా కాకుండా, చమోమిలే టీ కెఫిన్ లేకుండా ఉంటుంది, ఇది ప్రశాంతమైన మరియు మరింత ఓదార్పు పానీయంగా మారుతుంది.కొబ్బరి నీళ్ళుకొబ్బరి నీళ్ళుకొబ్బరి నీరు మెగ్నీషియం మరియు పొటాషియం, కండరాలను సడలించే రెండు ఖనిజాలతో నిండి ఉంది. ఇది శరీరాన్ని శాంతపరచడంలో సహాయపడుతుంది మరియు సులభంగా మరియు సౌకర్యవంతమైన నిద్రను అనుమతిస్తుంది. అంతేకాక, కొబ్బరి నీటిలో





విటమిన్ బి ఉంటుంది, ఇది ఒత్తిడి స్థాయిలను తగ్గిస్తుంది.పుదీనా టీ టీపిప్పరమింట్ టీలో ఉన్న మెంతోల్ యాంటిస్పాస్మోడిక్ స్వభావం శారీరక లేదా మానసిక ఒత్తిడికి గురైనప్పుడు మీ కండరాలు విశ్రాంతి తీసుకోవడానికి సహాయపడుతుంది. దీని యాంటీ బాక్టీరియల్ లక్షణాలు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి, ఇది రాత్రిపూట నిద్రకు ఆటంకం కలిగించే గౌట్ అసౌకర్యాన్ని తగ్గిస్తుంది. పొటాషియం మరియు విటమిన్ బి లు కూడా ఒత్తిడిని తగ్గించడానికి మరియు కండరాలను సడలించడానికి కూడా సహాయపడతాయి మరియు మంచి పిప్పరమింట్ యొక్క గొప్ప గుణం ఏంటంటే, ఇందులో కెఫిన్ ఉండదు.పాలు మరియు పసుపుపాలు మరియు పసుపుపసుపులో కర్కుమిన్ అనే సమ్మేళనం ఉంది, ఇది నిద్ర లేమికి కారణాలయ్యే ఆందోళన మరియు నిరాశ వంటివి తగ్గిస్తుంది. పసుపులోని కుర్కుమిన్స్ పాలలో ఉన్న ట్రిప్టోఫాన్తో కలిసి శరీరం విశ్రాంతిగా నిద్రించడానికి -తిరిగి నిద్రలేచే విధంగా పనిచేస్తుంది, ఈ పానీయం రాత్రి మంచి నిద్ర పొందడానికి మరియు సౌకర్యంగా నిద్రపోవడానికి గొప్ప మార్గంచెర్రీ జ్యూస్చెర్రీ జ్యూస్మీరు ఈ చెర్రీ రసాన్ని ఉదయం మరియు రాత్రి టంబ్లర్‌తో తాగితే, చెర్రీలోని అదనపు మెలటోనిన్ నిద్ర లేమి చక్రాన్ని రివర్స్ చేస్తుంది. చెర్రీస్ లో ఉండే ట్రిప్టోఫాన్ మరియు మెలటోనిన్లు పుష్కలంగా ఉండటం వల్ల రాత్రి నిద్రించడానికి ముందు ఒక గ్లాస్ చెర్రీ జ్యూస్ త్రాగాలి. ఇది మీ నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. ఇది చాలా రకాల్లో వస్తుంది, కాని టార్ట్ రకం మెలటోనిన్ అత్యధిక మొత్తంలో ప్యాక్ చేస్తుంది, కాబట్టి ఆ చెర్రీలను కొనడానికి ప్రయత్నించండి. చెర్రీస్ కాలానుగుణమైనవి, కాబట్టి దాని స్వింగ్‌లో ఉన్నప్పుడు దాని నిద్రను ప్రేరేపించే లక్షణాలను ఉపయోగించుకోవడానికి ప్రయత్నించండి. బనానా స్మూతీబనానా స్మూతీఅరటిపండ్లు రోజులో ఏ సమయంలోనైనా మంచి చిరుతిండిగా తీసుకోవచ్చు మరియు నిద్రించడానికి ముందు స్మూతీలా తయారుచేసి తాగడం వల్ల చాలా హాయిగా నిద్రపడుతుంది. అరటి పండులో మెగ్నీషియం మరియు పొటాషియంలు అధికంగా ఉన్నాయి. ఇవి కండరాల సడలింపు కు సహాయపడుతాయి. దాంతో మీరు ప్రశాంతంగా నిద్రపోతారు. అమైనో ఆమ్లం ట్రిప్టోఫాన్ మరియు మెలటోనిన్ కూడా ఉన్నాయి, ఈ రెండూ నిద్ర నియంత్రణను ప్రోత్సహిస్తాయి.బాదం పాలుబాదం పాలుబాదం పాలను మొత్తం బాదంపప్పుతో తయారు చేస్తారు,

# బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్నవారు పగటిపూట ఎంత అన్నం మరియు ఎన్ని చపాతీలు తీసుకోవాలి?



భారతీయ ఆహారంలో బియ్యం మరియు గోధుమలు రెండూ ముఖ్యమైన మరియు సమగ్ర పాత్రను కలిగి ఉన్న ఆహార పదార్థాలు, ఇవి లేకుండా భారతీయ ఆహారం అసంపూర్ణం కాదు! కానీ బరువు తగ్గే విషయానికి వస్తే, మొదట ఈ రెండు ఆహారాలపైనే కన్ను పడుతుంది. ఈ రెండూ కార్బోహైడ్రేట్లతో నిండి ఉన్నందున, మీరు బరువు తగ్గడానికి కార్బోహైడ్రేట్లను తగ్గించాలి. భారతీయ వంటకాల్లో మనం నిత్యం తీసుకునే ఆహారాల్లో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉన్నాయని, ప్రోటీన్ తక్కువగా ఉందని దక్షిణ ముంబైలోని డైటరీ కన్సల్టెంట్ నీతి దేశాయ్ వివరించారు.బరువు తగ్గడానికి, మీరు ప్రోటీన్ ఎక్కువగా తీసుకోవాలి మరియు కార్బోహైడ్రేట్లను తగ్గించాలి. అందువల్ల, తక్కువ కార్బోహైడ్రేట్లతో కూడిన ఆహారం బరువు తగ్గడానికి అనువైనది మరియు అనివార్యంగా ఈ రెండు ఆహారాల ద్వారా నియంత్రించబడాలి. అందుకని, బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వారికి వారి ఆహారంలో ఎంత పదార్థాలు ఉన్నాయో తెలుసుకోవాలి.రొట్టెలోని పోషకాల వివరాలురొట్టెలోని పోషకాల వివరాలురోటీ లేదా చపాతీ వీటిలో ఉన్న కార్బోహైడ్రేట్లు అన్నీ తెలుసుకోవలసిన అవసరం లేదు. వీటిలో కొద్ది మొత్తంలో ప్రోటీన్ మరియు కరగని ఫైబర్ కూడా ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి కూడా చాలా అవసరం. సుమారు ఆరు అంగుళాల వెడల్పు గల చపాతిలో పదిహేను గ్రాముల కార్బోహైడ్రేట్లు, మూడు గ్రాముల ప్రోటీన్, 0.4 గ్రాముల కొవ్వు మరియు డెబ్బై ఒకటి కేలరీలు ఉన్నాయి. అన్నంలో పోషకాల వివరాలుఅన్నంలో పోషకాల వివరాలు 1/3 ప్రమాణం అన్నంలో నభై కేలరీలు, ఒక గ్రాము ప్రోటీన్, ?.1 గ్రాముల కొవ్వు మరియు పద్దెనిమిది గ్రాముల కార్బోహైడ్రేట్లను కలిగి ఉంటుంది.బియ్యం మరియు గోధుమలు, ఏది మంచిది?బియ్యం మరియు గోధుమలు, ఏది మంచిది?

ఈ ప్రశ్న ఉత్తర మరియు దక్షిణ భారతీయుల నుండి భిన్న సమాధానం ఉంటుంది. రెండింటిలో నీటిలో కరిగే ఫోలేట్ విటమిన్ బి ఉంటుంది. మన కణాల ఆకెం మరియు కొత్త కణాల పెరుగుదల మరియు అభివృద్ధికి ఈ ఫోలేట్ అత్యవసరం ఉంటుంది. ఈ రెండింటిలో సరిసమాన మోతాదులో ఐరన్ ఉంటుంది. కానీ బియ్యం గోధుమ కన్నా తక్కువ సల్ఫర్ మరియు మెగ్నీషియం కలిగి ఉంటుంది. ఈ సల్ఫర్ మన మూత్రపిండాల పనితీరుకు మరియు కణాల మరమ్మత్తుకు అవసరం. రక్త కణాల పెరుగుదలకు ఇనుము అవసరం మరియు రక్తపోటు మరియు చక్కెర స్థాయిలను సమతుల్యం






చేయడానికి మెగ్నీషియం అవసరం అవుతుంది.ఆహార నిపుణుల అభిప్రాయం ప్రకారంఆహార నిపుణుల అభిప్రాయం ప్రకారంమీరు రెండింటిలో ఒకదాన్ని మాత్రమే ఎంచుకోవలసి వస్తే, చపాతిని ఎంచుకోండి. "ఒక వేళ నాకు ఈ పరిస్థితి ఎదురైతే, నేను చపాతీనే ఎన్నుకుంటాను. ఇందులో గ్లూటెన్ లేని గోధుమలు లభిస్తుంది. ఈరోజుల్లో ప్రజలు ఎక్కువగా బియ్యం వైపు మొగ్గు చూపుతున్నారు. అయితే వాస్తవానికి, మనకు లభించే బియ్యం పాలిష్ చేసిన బియ్యం, ఇందులో తక్కువ పోషకాలు మరియు ఎక్కువ పిండి పదార్థాలు ఉన్నాయి, ఇది చక్కెరతో సమానంగా ఉంటుంది. అందుకోసం బియ్యంను ఎంచుకొనే వారు బియ్యం మితంగా ఉండాలని ''అని ఆయన వివరించారు.మీరు బరువు తగ్గడానికి రోజుకు ఎన్ని కార్బోహైడ్రేట్లు అవసరం?మీరు బరువు తగ్గడానికి రోజుకు ఎన్ని కార్బోహైడ్రేట్లు అవసరం?ఆహార మార్గదర్శకాల ప్రకారం, ఆరోగ్యకరమైన వ్యక్తులు వినియోగించే కేలరీల మొత్తంలో కార్బోహైడ్రేట్లు 45 నుండి 65 షేడ్స్ మధ్య అందిస్తాయి. మీ ఆహారం సుమారు 2000 కేలరీలను అందిస్తుంటే, 225 నుండి 325 గ్రాముల కార్బోహైడ్రేట్లను పరిగణించండి. మీరు త్వరగా బరువు తగ్గాలంటే, రోజుకు 50 నుండి 150 గ్రాముల కార్బోహైడ్రేట్లను మాత్రమే తినాలని లక్ష్యంగా పెట్టుకోండి.ఈ లెక్క ప్రకారం రోజుకు ఎన్ని చపాతీలు మరియు అన్నం తినాలి?ఈ లెక్క ప్రకారం రోజుకు ఎన్ని చపాతీలు మరియు అన్నం తినాలి?మీరు ఒక ప్లేట్ నిండుగా అన్నం తింటే మీకు 440 కేలరీలు లభిస్తాయి. అంటే దీని అర్థం బరువు తగ్గడానికి అవసరమైన స్థాయి కంటే తక్కువగా ఉంటుంది మరియు బరువు పెరుగుటను నియంత్రించడం సాధించవచ్చు. "మీ మధ్యాహ్న భోజనంలో మీకు రెండు చపాతీ మరియు అర కప్పు అన్నం ఉంటే చాలు, మిగిలిన వాటిని పచ్చి కూరగాయలతో కలిపి తినాలి. రోజు ఈ సమయంలో ఎక్కువగా తినకండి. రాత్రి ఆహారంలో కొద్ది మొత్తంలో నెయ్యి లేదా నూ నెలో కాల్చిన పరోటా మరియు కొద్దిగా తాలింపు తినండి చాలు.ప్రత్యావ న్నాయ ఎంపికప్రత్యామ్నాయ ఎంపికమీ భోజనంలో చపాతీ మరియు అన్నం మొత్తాన్ని పరిమితం చేసినప్పటికీ, వీటి నుండి లభించే ఉత్తమ ప్రమాణంలో కార్బోహైడ్రేట్లను మీరు పూర్తిగా విస్మరించలేరు. అందువల్ల, సాధారణ చపాతీలకు బదులుగా అధిక ఫైబర్ ఉన్న పిండితో తయారైన చపాతీలను తీసుకోవచ్చు. ఉదాహరణకు రాగులు, మెత్తని మొక్కజొన్న మరియు బీన్ వంటివి మంచి ప్రత్యామ్నాయాలుగా ఉన్నాయి. "ఈ ఆహారాలలో చాలా తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంది మరియు కరగని ఫైబర్ కంటెంట్ కలిగి వుంటాయి,

# ప్రతి రోజూ ఉదయం రెండు ఉడికించిన గుడ్లు తింటే బరువు తగ్గొచ్చంట!!



బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వారికి ఇక్కడ ఒక శుభవార్త ఉంది. ఇప్పుడు బరువు తగ్గడం అల్పాహారం ఎంపికకు మారినంత సులభం. అల్పాహారంలో గుడ్లు తినే వారు చాలా చురుకుగా ఉంటారని మరియు రోజంతా బరువు తగ్గడానికి సహాయపడుతుందని పరిశోధనలు చెబుతున్నాయి, ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ ఓబేసిటి ఈ విషయాలను నివేదించింది. ఈ అధ్యయనం ప్రకారం వరుసగా ఐదు రోజులు ఉదయం అల్పాహారంలో రెండు గుడ్లు చొప్పున తిన్న వ్యక్తులు వెన్నరాసిన బన్ తినేవారి కంటే 65% బరువు తగ్గే అవకాశం ఉన్నట్లు కనుగొన్నారు.నేషనల్ సెంటర్ ఫర్ బయోటెక్నాలజీ ఇన్ఫర్మేషన్ (ఎన్‌సిబిఐ)అనే సంస్థ నిర్వహించిన మరో అధ్యయనంలో ఇదే ఫలితాలు వచ్చాయని తేలింది. ఈ పరిశోధనలో పాల్గొన్న వారు ఉదయం అల్పాహారంలో గుడ్డు తిన్న వారు , మధ్యాహ్నం మరియు రాత్రి భోజనంలో ఎక్కువ క్యాలరీలున్న ఆహారాన్ని తీసుకోవడం తగ్గించారని గుర్తించబడినది. ఆహారంలో కేలరీలు తక్కువగా ఉండటం వల్ల, బరువు తగ్గే ప్రమాణం సులభంగా పెరుగుతుంది. వాస్తవానికి, గుడ్డును అల్పాహారంగా తిన్న వారు వచ్చే ముప్పై ఆరు గంటలు అధిక కేలరీలున్న ఆహారాన్ని తీసుకోవడం తగ్గించారని గమనించబడింది.ఇంతకూ అల్పాహారంలో గుడ్లు ఎందుకు? దీనికి కొన్ని కారణాలు ఉన్నాయిఇంతకూ అల్పాహారంలో గుడ్లు ఎందుకు? దీనికి కొన్ని కారణాలు ఉన్నాయిసంతృప్తికరమైన ఆహారాల జాబితాలో గుడ్డు అధిక స్థానంలో ఉంది. ఈ ఆహారాలు తీసుకున్న తర్వాత రోజంతా పొట్ట నిండిన అనుభూతిని మీరు చెందుతారని దీని అర్థం. గుడ్లలో అతి తక్కువ





క్యాలరీలు మరియు తక్కువ కొవ్వు మరియు ఎక్కువ శాతంలో ప్రోటీన్ ఉంటుంది. అంటే సుమారు ఆరు గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. జతకు సుమారు తొమ్మిది రకాల ముఖ్యమైన అమైనో ఆమ్లాలు, అలాగే ఇనుము, సల్ఫర్, సెలీనియం, విటమిన్ ఎ, సి మరియు బి 12 వంటి ముఖ్యమైన పోషకాలు ఉత్తమ ప్రమాణంలో ఉన్నాయి.

ఇది చాలా ఆరోగ్యకరమైన ఆహారఇది చాలా ఆరోగ్యకరమైన ఆహారంఇది చాలా ఆరోగ్యకరమైన ఆహారం మరియు ఇది ప్రపంచంలో అత్యంత సమృద్ధిగా, చౌకగా మరియు సులభంగా లభించే ఆహారాలలో ఒకటి. అల్పాహారం కోసం, గుడ్లను ఆమ్లెట్ రూపంలో తినవచ్చు, కానీ ఇతర రుచికరమైన పద్ధతుల ద్వారా కూడా తినవచ్చు.గుడ్డు తినడం వల్ల కొలెస్ట్రాల్ పెరుగుతుందనే భ్రమ?గుడ్డు తినడం క్లీవ్‌ల్యాండ్ క్లినిక్ అందించిన డేటా ప్రకారం క్లీవ్‌ల్యాండ్ క్లినిక్ అందించిన డేటా ప్రకారం, ఏదైనా ఆహార నియంత్రణ ఆరోగ్యకరమైనది, మితిమీరి తింటే అది విషంగానే మారుతుంది. గుడ్డు విషయంలో కూడా అంతే, రోజుకు రెండు గుడ్లు అల్పాహారంలో తినడం ఆరోగ్యకరం. కానీ దీని కంటే ఎక్కువ తినకూడదన్న విషయం గుర్తుంచుకోండి.

ఒక వేళ మీకు అధిక కొలెస్ట్రాల్ స్థాయిలు ఉంటేఒక వేళ మీకు అధిక కొలెస్ట్రాల్ స్థాయిలు ఉంటేఒక వేళ మీకు అధిక కొలెస్ట్రాల్ స్థాయిలు ఉంటే, వెంటనే మీ వైద్యుడిని సంప్రదించి, మీ అల్పాహారంలో సరైన మార్పు చేయండి.





# స్పోర్ట్స్ న్యూస్

## మెస్సీని చూసేందుకు వచ్చాం.. రాజకీయ నాయకుల్ని కాదు



కోల్‌కతా: లియోనల్ మెస్సీతన ఆటతో మాయం చేస్తాడనుకున్నారు. కానీ ప్రేక్షకులకు కనిపించకుండానే మాయం అయ్యాడు. కోల్‌కతాలోని సాల్ట్ లేక్ స్టేడియంలో జరిగిన ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో అర్జెంటీనా స్టార్ మెస్సీ ఆడకపోవడంతో.. ఆ స్టేడియంలో ఉన్న ప్రేక్షకులు ఒక్కసారిగా విరుచుకుపడ్డారు. డ్రిబ్లింగ్ స్కిల్స్‌తో దూసుకెళ్లే మెస్సీని చూద్దామని వచ్చిన అతని అభిమానులకు నిరాశ మిగిలింది. పోలీసులు, కెమెరామెన్లు, సెక్యూర్టీ సిబ్బంది మెస్సీని చుట్టేయడంతో.. సాధారణ ప్రేక్షకులకు లెజెండరీ ప్లేయర్ కనిపించలేదు. ఎగ్జిబిషన్ మ్యాచ్ ఆడుదామంటే అసలు పిచ్‌లోకి వెళ్లే పరిస్థితి లేకుండాపోయింది. దీంతో నిర్వాహకులు మెస్సిని సురక్షితంగా స్టేడియం నుంచి బయటకు తీసుకెళ్లారు.వాస్తవానికి మోహన్ భగాన్, డైమండ్ హార్బర్ జట్ల మధ్య మ్యాచ్ ప్రారంభమై సెకండ్ హాఫ్ జరుగుతున్న సమయంలో మెస్సీ స్టేడియంలోకి ఎంట్రీ ఇచ్చాడు. అయితే ఫీల్డ్‌లోకి వెళ్లేందుకు యాక్సిస్ ఉన్న ప్రతి వ్యక్తి.. మెస్సీ ఆడీ కారు రాగానే ఆ వైపుగా దూసుకెళ్లారు. నలుపు దుస్తుల్లో ఉన్న మెస్సి చుట్టూ సెక్యూర్టీ పటిష్టంగా ఉంది. 15 నిమిషాల పాటు అతను గ్రౌండ్‌లో ఉన్నాడు. కానీ అతని చుట్టూ సిబ్బంది అంతకంతకీ పెరిగిపోయింది. టికెట్‌కు వేలు పెట్టి మ్యాచ్ వీక్షించేందుకు వచ్చిన అభిమానులకు మాత్రం మెస్సీ చూపు దూరం అయ్యింది. తమ ఫెవరేట్ ఫుట్‌బాల్ ప్లేయర్‌ను కనీసం ఓ సెకండ్ పాటు కూడా ప్రేక్షకులు చూడలేకపోయారు.నిర్వాహకులు సతాద్రు దత్త, బెంగాల్ మంత్రి అరూప్ బిశ్వాస్ మాత్రం మెస్సీ దగ్గరే ఉన్నారు. ప్రేక్షకులకు మెస్సీ కనిపించేలా వాళ్లు ప్రయత్నం చేసినా అది ఫలించలేదు. మెస్సీ ఎత్తు 5.7 అంగులాలే. అయితే అతన్ని అందరూ చుట్టేయడంతో.. ఆ స్టార్ ప్లేయర్ స్టేడియంలోని జనాలకు సరిగా కనిపించలేదు. మేనేజ్మెంట్ సరిగా లేదని నిర్వాహకులపై ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టేడియంలో గందరగోళం ఏర్పడడంతో మెస్సీని అక్కడ నుంచి తప్పించారు. బెంగాల్ సీఎం మమతా బెనర్జీ అసలు స్టేడియంకు చేరుకోలేకపోయారు. కేవలం షారూఖ్ ఖాన్ మాత్రం తన కుమారుడితో కలిసి ఫోటో దిగారు.మెస్సీని బయటకు పంపివేయడంతో.. వీ వాంట్ మెస్సీ అని స్టాండ్స్‌లో ఉన్న ప్రేక్షకులు నినాదాలు చేశారు. ఇన్విటేషన్‌కు పిలిచినవాళ్లు రాకముందే మెస్సీని తీసుకెళ్లడం పట్ల ఫ్యాన్స్ మరింత ఆగ్రహానికి గురయ్యారు. తీవ్ర నిరాశకు గురైన అభిమానులు తమ చేతుల్లో ఉన్న బాటిళ్లను విసిరేశారు. బ్యానర్లను, హోర్డింగ్‌లను, ప్లాస్టిక్ చైర్‌లను చించేశారు. ప్రేక్షకులు పిచ్ మీదకు రావడంతో.. పోలీసులు కూడా ఏమీ చేయలేని పరిస్థితి తలెత్తింది.ఎగ్జిబిషన్ మ్యాచ్ టికెట్ కోసం ఫ్యాన్స్ పది వేల వరకు చెల్లించారు. కొందరు తమ నెల జీతం ఈ మ్యాచ్ కోసం ఖర్చు చేశారని ఓ అభిమాని పేర్కొన్నారు. మెస్సీని చూసేందుకు వచ్చాం, కానీ రాజకీయ నాయకుల్ని కాదు అని ఓ ఫ్యాన్ పేర్కొన్నాడు. పోలీసులు, మిలిటరీ వ్యక్తులు మాత్రం సెల్ఫీలు దిగారని, ఇది మేనేజ్మెంట్ వైఫలం అని, కనీసం తాగేందుకు నీళ్లు కూడా లేవని కొందరన్నారు.

## శుభ్‌మన్ గిల్‌పై వేటు.. సౌతాఫ్రికాతో మూడో టీ20 ఆడే భారత తుది జట్టు ఇదే!

ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా సౌతాఫ్రికాతో రెండో టీ20లో ఓడిన టీమిండియా మరో పోరుకు సిద్ధమైంది. ధర్మశాల వేదికగా ఆదివారం జరిగే మూడో టీ20లో ఇరు జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. తొలి రెండు మ్యాచ్‌ల్లో భారత్, సౌతాఫ్రికా చెరొక మ్యాచ్ గెలిచాయి. దాంతో ఐదు టీ20ల సిరీస్‌లో ఇరు జట్లు 1-1తో సమంగా నిలిచాయి.పేలవ బౌలింగ్, చెత్త బ్యాటింగ్‌తో రెండో టీ20లో ఓడిన టీమిండియా.. ఆ తప్పిదాలను సవరించుకొని మళ్లీ విజయాల బాట పట్టాలని భావిస్తుండగా.. అదే జోరును కొనసాగించి సిరీస్‌పై పట్టు సాధించాలనే యోచనలో ఆతిథ్య సౌతాఫ్రికా ఉంది. తొలి రెండు మ్యాచ్‌లు ఏకపక్షంగా ముగియడంతో మూడో టీ20 అయినా రసవత్తరంగా సాగుతుందని అభిమానులు ఆశిస్తున్నారు.తొలి రెండు టీ20ల్లో దారుణంగా విఫలమైన టీమిండియా ఓపెనర్, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌పై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గాయం నుంచి కోలుకొని ఈ సిరీస్‌తోనే రీఎంట్రీ ఇచ్చిన శుభ్‌మన్ గిల్ 4, 0 పరుగులతో తీవ్రంగా నిరాశపర్చాడు. గిల్ కోసం అసాధారణ ప్రదర్శన కనబర్చిన సంజూ శాంసన్‌ను టీమిండియా మేనేజ్‌మెంట్ పక్కనపెట్టింది.కానీ గిల్ మాత్రం ఇచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం లేదు. సంజూ తర్వాత 14 ఇన్నింగ్స్‌ల్లో ఓపెనింగ్ చేసిన గిల్ ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయలేదు. ఆసియా కప్‌లో పాకిస్థాన్‌పై చేసిన 47 పరుగులే అత్యధికం. ఈ గణంకాల నేపథ్యంలోనే గిల్‌ను తప్పించి సంజూ శాంసన్‌ను ఓపెనర్‌గా కొనసాగించాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. కానీ గిల్‌కు టీమిండియా




మేనేజ్‌మెంట్ మరో అవకాశం ఇవ్వచ్చు. ఒకవేళ గిల్‌ను తప్పిస్తే మాత్రం సంజూ ఓపెనర్‌గా బరిలోకి దిగుతాడు.మరో ఓపెనర్ అభిషేక్ శర్మ రెండు టీ20ల్లో నిరాశపర్చాడు. భారీ షాట్లతో విరుచుకుపడినా పెద్ద స్కోర్లు నమోదు చేయలేకపోయాడు. మూడో టీ20లో అతను చెలరేగాల్సి ఉంది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పరిస్థితి మరి దారుణంగా తయారైంది. గతేడాదిగా అతను తీవ్రంగా తడబడుతున్నాడు. కనీసం ఈ మ్యాచ్‌లోనైనా అతను బ్యాట్ ఝులిపించాల్సి ఉంది. నాలుగో స్థానంలో తిలక్ వర్మ పర్వాలేదనిపించాడు. గత మ్యాచ్‌లో హాఫ్ సెంచరీతో ఒంటరి పోరాటం చేశాడు. అక్షర్ పటేల్ స్థాయికి తగ్గ ప్రదర్శన కనబర్చలేదు.తొలి టీ20లో సత్తా చాటిన హార్దిక్ పాండ్యా.. రెండో మ్యాచ్‌లో నిరాశపర్చాడు. శివమ్ దూబే కూడా చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు. జితేష్ శర్మ తన వంతు సహకారం అందిస్తున్నాడు. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా వరుణ్ చక్రవర్తీ సత్తా చాటుతున్నాడు. జస్‌ప్రీత్ బుమ్రా పర్వాలేదనిపిస్తున్నా.. అర్ష్‌దీప్ సింగ్ నిలకడలేమి ప్రదర్శనతో జట్టు పరాజయానికి కారణమయ్యాడు. అతను మెరుగ్గా రాణించాల్సి ఉంది.భారత్ తుది జట్టు(అంచనా)శుభ్‌మన్ గిల్/సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ, అక్షర్ పటేల్, జస్‌ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తీ, అర్ష్‌దీప్ సింగ్భారత టీ20 టీమ్‌శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ బుమ్రా, వరుణ్ చక్రవర్తీ, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్.

## పది నిమిషాల్లో వెళ్లిపోయిన మెస్సీ.. అభిమానుల విధ్వంసం!

అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ భారత పర్యటన నేపథ్యంలో అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. గోట్ టూర్ ఆఫ్ ఇండియా పేరిట మెస్సీ శనివారం తెల్లవారుజామున భారత్‌లో అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. ఈ పర్యటనలో భాగంగా కోల్‌కతాలోని సాల్ట్ లేక్ స్టేడియంలో నిర్వాహకులు ఓ ఫ్రెండ్లీ మ్యాచ్ ఏర్పాటు చేశారు. టికెట్లను కూడా భారీ సంఖ్యలో విక్రయించారు. వరల్డ్ ఫుట్‌బాల్ స్టార్ అయిన మెస్సీని ప్రత్యక్షంగా చూసేందుకు అభిమానులు ఎగబడ్డారు.వేలు ఖర్చు పెట్టి మరీ టికెట్లను కొనుగోలు చేశారు. కానీ మెస్సీ మాత్రం ఇలా వచ్చి అలా వెళ్లిపోయాడు. పట్టుమని పది నిమిషాలు కూడా స్టేడియంలో ఉండలేదు. దాంతో తీవ్ర ఆగ్రహానికి గురైన ప్రేక్షకులు స్టేడియంలో విధ్వంసం సృష్టించారు. కుర్చీలు, వాటర్ బాటిళ్లు విసిరేసి తమ అసహనాన్ని వ్యక్తం చేశారు. కోల్‌కతాలోని వివేకానంద యువభారతి సాల్ట్ లేక్ స్టేడియంలో ఈ పరిణామాలు చోటు చేసుకున్నాయి.ఫ్యాన్స్ ఆగ్రహంతో మెస్సీ స్టేడియంలోని సొరంగం నుంచి వెళ్లిపోయారు. ఫ్యాన్స్ ను నియంత్రించేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. ప్రేక్షకులు స్టేడియంలోకి దూసుకొచ్చారు. అక్కడ ఏర్పాటు చేసిన టెంట్స్‌కు నిప్పు పెట్టారు. స్టేడియంలో గందర గోళ పరిస్థితులు నెలకొన్నాయి. 2011 తర్వాత మెస్సీ భారత పర్యటనకు రావడం ఇదే తొలిసారి. కానీ అప్పటిలా ఫుట్‌బాల్ మ్యాచ్ కోసం కాకుండా.. ప్రమోషనల్ ఈవెంట్స్ కోసం భారత్‌లో అడుగుపెట్టాడు.శనివారం ప్రారంభమైన మెస్సీ పర్యటన సోమవారం ముగియనుంది. మూడు రోజుల పాటు భారత్‌లో ఉండనున్న మెస్సీ.. కోల్‌కతాతో పాటు హైదరాబాద్, ముంబై, న్యూఢిల్లీలో పర్యటించనున్నాడు. మెస్సీతో పాటు అతని ఇంటర్ మియామీ జట్టు సహచర ఆటగాళ్లు రోడ్రిగో డిపాల్, లూయిస్ సువారెజ్ వస్తున్నారు. ఈ టూర్‌లో మెస్సీ ప్రధాని నరేంద్ర మోదీతో పాటు ముఖ్యమంత్రులు, కార్పొరేట్ దిగ్గజాలు, బాలీవుడ్ సెలెబ్రిటీలను కలవనున్నాడు. ఉప్పల్ స్టేడియం వేదికగా శనివారం రాత్రి 7 గంటలకు ఫ్రెండ్లీ మ్యాచ్‌లో మెస్సీతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తలపడనున్నాడు. ఈ మ్యాచ్‌కు తెలంగాణ పోలీసులు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు.

## మెస్సీ ఈవెంట్ నిర్వాహకుడిని అరెస్టు చేసిన కోల్‌కతా పోలీసులు



కోల్‌కతా: కోల్‌కతాలో ఫుట్‌బాల్ ప్లేయర్ మెస్సి ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో ఆడకపోవడంతో సాల్ట్ లేక్ స్టేడియంలో అభిమానులు విధ్వంసం సృష్టించిన విసయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కోల్‌కతా పోలీసులు ఇవాళ ఆ ఈవెంట్ ఆర్గనైజర్ సతాద్రు దత్తను అరెస్టు చేశారు. ఆకస్మికంగా మెస్సీని స్టేడియం నుంచి తీసుకెళ్లడంతో ప్రేక్షకులు వీరంగం సృష్టించారు. ఎయిర్‌పోర్టులో సతాద్రు దత్తను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు చెప్పారు. సాల్ట్ లేక్ స్టేడియంలో తీవ్ర స్థాయిలో ప్రాపర్టీకి నష్టం జరిగింది.పలు రకాల సెక్షన్ల కింద నిర్వాహకుడిపై కేసు పెట్టనున్నారు. త్వరలో ఎఫ్ఐఆర్ నమోదు చేయనున్నట్లు కోల్‌కతా పోలీసులు వెల్లడించారు. లీగల్ చర్యలు తీసుకుంటామని శాంతిభద్రతల అదనపు డీజీ జావెద్ షామిమ్ తెలిపారు. అభిమానుల్ని విస్మరించడం పట్ల ఆరా తీస్తామని, ఎక్కడ లోపం జరిగిందో తెలుసుకుని చర్యలు తీసుకుంటామన్నారు.కోల్‌కతా ఘటనను సుమోటోగా స్వీకరించిన కేసును నమోదు చేయనున్నట్లు కోల్‌కతా పోలీసులు తెలిపారు. ప్రేక్షకుల టికెట్ డబ్బును రిఫండ్ చేయాలని నిర్వాహకులకు పోలీసులు ఆదేశాలు ఇచ్చారు. ఇలాంటి మేనేజ్మెంట్‌ను సహించబోమని కోల్‌కతా పోలీసు కమిషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు.

## ఫలక్‌నుమా ప్యాలెస్‌లో మెస్సిని కలవనున్న రాహుల్ గాంధీ




హైదరాబాద్: అర్జెంటీనా ఫుట్‌బాల్ స్టార్ ప్లేయర్ లియోనల్ మెస్సిని.. లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ కలుసుకో నున్నారు. హైదరాబాద్‌లోని ఫలక్‌నామా ప్యాలెస్ హోటల్‌లో ఆ ఇద్దరు భేటీ అయ్యే అవకావాలు ఉన్నాయి. గోట్ టూరులో భాగంగా కోల్‌కతా చేరుకున్న మెస్సి.. ఇవాళ సాయంత్రం హైదరాబాద్‌కు రానున్నారు. అయితే ఢిల్లీ నుంచి రాహుల్ గాంధీ కూడా ఇవాళ హైదరాబాద్ రానున్నట్లు సమాచారం ఉన్నది. ప్రత్యేక విమానంలో రాహుల్ గాంధీ మధ్యాహ్నం శంషాబాద్ చేరుకుంటారు. అక్కడ నుంచి ఆయన ఫలక్‌నుమా ప్యాలెస్ హోటల్‌కు వెళ్తారు. ఆ హోటల్‌లో మెస్సిను రాహుల్ గాంధీ కలిసే ఛాన్సు ఉన్నది.ఇవాళ రాత్రికి ఉప్పల్ స్టేడియంలో ఫుట్‌బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ జరగనున్నది. సింగరేణి ఆర్ఆర్9, అపర్ణ మెస్సి ఆల్ స్టార్స్‌తో మ్యాచ్ జరగనున్నది. సుమారు 20 నిమిషాల పాటు జరిగే ఆ మ్యాచ్‌లో ఓ అయిదు నిమిషాల పాటు మెస్సి, సీఎం రేవంత్ రెడ్డి ఆడనున్నారు. ఈ మ్యాచ్‌ను రాహుల్ గాంధీ తిలకించనున్నారు. మ్యాచ్ ముగిసిన తర్వాత రాహుల్ ఢిల్లీకి పయనమై వెళ్తారు.

## కెప్టెన్ పని టాస్ వేయడం ఒక్కటే కాదు.. సూర్యపై మాజీ క్రికెటర్ ఫైర్!

పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌పై మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా విమర్శలు గుప్పించాడు. కెప్టెన్ అంటే టాస్ వేయడం, ఫీల్డ్ సెట్ చేయడం, బౌలర్లను మార్చడం మాత్రమే కాదని చురకలంటించాడు. టాప్-4లో బ్యాటింగ్ చేస్తున్నప్పుడు పరుగులు చేయడం కూడా ముఖ్యమని తెలిపాడు. టీ20 ప్రపంచకప్ 2026 ముంగిట సూర్య ఫామ్ అందుకోవాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పాడు.సూర్య గతేడాదిగా దారుణంగా విఫలమవుతున్నాడు. 17 ఇన్నింగ్స్‌ల్లో ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయని సూర్య.. 14 సగటుతో పరుగులే చేశాడు. ఈ 17 ఇన్నింగ్స్‌ల్లో రెండు సార్లు మాత్రమే 25 ప్లస్ రన్స్ చేశాడు.సూర్య ప్రదర్శనపై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన ఆకాశ్ చోప్రా.. మెగా టోర్నీకి ముందు ఫామ్ అందుకోవాలని సూచించాడు. ' కెప్టెన్ పని కేవలం టాస్ వేయడం, బౌలర్లను మార్చడం, ఫీల్డ్ సెట్ చేయడం, వ్యూహాలు రూపొందించడమే కాదు. టాప్-4లో బ్యాటింగ్ చేస్తున్నప్పుడు పరుగులు చేయడం కూడా బాధ్యతే. సూర్యకుమార్ యాదవ్ కొన్ని నెలలుగా దారుణంగా విఫలమవుతున్నాడు. 17 ఇన్నింగ్స్‌ల్లో సగటు 14 మాత్రమే. స్ట్రైక్‌రేట్ కూడా తక్కువగా ఉంది. ఒక్క హాఫ్ సెంచరీ చేయలేదు. రెండు సార్లు మాత్రమే 25 ప్లస్ రన్స్ చేశాడు.వచ్చే ఏడాది ఫిబ్రవరిలో టీ20 ప్రపంచకప్ జరగనున్న నేపథ్యంలో సూర్యకుమార్ యాదవ్‌తో పాటు వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఫామ్ కోల్పోవడం టీమిండియాకు ఇబ్బందికరం. మూడు లేదా లేడా నాలుగో స్థానంలో ఆడుతూ నిలకడగా పరుగులు చేయకపోతే ప్రపంచకప్‌లో రాణించలేరు. కాబట్టి సూర్య, గిల్ పరుగులు చేయడంపై ఫోకస్ పెట్టాలి. అది జట్టుకు కూడా చాలా అవసరం.'అని ఆకాశ్ చోప్రా చెప్పుకొచ్చాడు.శుభ్‌మన్ గిల్ ఈ ఏడాది 14 టీ20ల్లో 23.90 సగటుతో 263 పరుగులే చేశాడు. ఇందులో ఒక్క హాఫ్ సెంచరీ కూడా లేదు. సౌతాఫ్రికాతో తొలి రెండు టీ20ల్లో సూర్య, శుభ్‌మన్ గిల్ దారుణంగా విఫలమయ్యారు. ధర్మశాల వేదికగా మూడో ఆదివారం జరగనున్న మూడో టీ20 ఈ ఇద్దరికి అగ్ని పరీక్షగా మారింది.






# పువ్వులు.. యాపిల్.. ప్రభాస్ ఏం చెబుతున్నాడు?



ఈ ఉదయం నుంచి సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా ప్రభాస్ కొత్త ఫోటోలే కనిపిస్తున్నాయి. బాహుబలి తర్వాత పాన్ ఇండియా స్టార్‌గా మారాక, ప్రభాస్ ఇలా ప్రత్యేకంగా కెమెరా ముందుకు వచ్చి ఫోటోషూట్‌లు చేయడం చాలా అరుదు. సినిమా లుక్స్ తప్పితే పర్సనల్ గా ఫోటోషూట్స్ కు దూరంగా ఉండే డార్లింగ్, సడన్ గా చేతిలో రంగురంగుల పూలు, మరో చేతిలో ఎర్రటి యాపిల్ పట్టుకుని ఇచ్చిన ఫోజులు ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. సాధారణంగా ప్రభాస్ అంటే ఈ మధ్య కాలంలో మనకు గుర్తొచ్చేది గంభీరమైన ముఖం, భారీ యాక్షన్ కటౌట్. సలార్, కల్కి లాంటి సినిమాల్లో మనం చూసింది అదే సీరియస్ నెస్. కానీ చాలా కాలం తర్వాత ప్రభాస్ చాలా కూల్ గా, వింటేజ్ డార్లింగ్ లాగా ఈ ఫోటోల్లో కనిపిస్తున్నారు. సింపుల్ బ్లాక్ డ్రెస్ వేసుకుని, సోఫాలో క్యాజువల్ గా కూర్చుని నవ్వుతున్న తీరు చూస్తుంటే, ఫ్యాన్స్ కు 'డార్లింగ్', 'మిస్టర్ పర్ఫెక్ట్' రోజుల నాటి ప్రభాస్ గుర్తొస్తున్నాడు.అసలు ఈ సడన్ ఫోటోషూట్ వెనుక ఉన్న సీక్రెట్ ఏంటి అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా ప్రభాస్ చేతిలో యాపిల్ పట్టుకుని, దాన్ని కొరుకుతున్నట్లు ఇచ్చిన ఫోజు కేవలం స్టైల్ కోసం ఇచ్చింది కాదనిపిస్తోంది. ఇన్నాళ్లు ఫుల్ లెంగ్త్ యాక్షన్ మోడ్ లో ఉన్న తాను, ఇప్పుడు రొమాంటిక్ అండ్ ఎంటర్టైన్మెంట్ మోడ్ లోకి మారుతున్నానని చెప్పడానికి ఇదొక బలమైన సంకేతం కావచ్చని అంటున్నారు. కేవలం మాస్ ఆడియెన్స్ నే కాదు, తన లవర్ బాయ్ ఇమేజ్ ను ఇష్టపడే లేడీ ఫ్యాన్స్ ను, ఫ్యామిలీ ఆడియెన్స్ ను మళ్ళీ తన వైపు తిప్పుకోవాలనే ప్లాన్ ఇందులో స్పష్టంగా కనిపిస్తోంది. ఆ చేతిలోని పువ్వులు, ఆ కల్మషం లేని చిరునవ్వు చూస్తుంటే.. నేను యుద్ధాలు చేయడమే కాదు, ప్రేమించడం కూడా మర్చిపోలేదు.. అని డార్లింగ్ సైలెంట్ గా స్టేట్మెంట్ ఇస్తున్నట్లు ఉంది.రాబోయే సంక్రాంతికి మారుతి దర్శకత్వంలో 'ది రాజా సాబ్' రిలీజ్ కానుంది. అది హారర్ కామెడీ అయినా, అందులో ప్రభాస్ చాలా జాలీగా, రొమాంటిక్ గా కనిపించనున్నారు. ఈ ఫోటోషూట్ ఆ సినిమా మూడ్ ను ఆడియెన్స్ లోకి తీసుకెళ్లడానికే అనిపిస్తోంది. ఆ తర్వాత ఎలాగూ హను రాఘవపూడి 'ఫౌజీ', సందీప్ వంగా స్పిరిట్ లాంటి సీరియస్ సినిమాలు లైన్లో ఉన్నాయి. వాటికి వెళ్లే ముందే, ఫ్యాన్స్ కు ఈ కూల్ బ్రీజ్ లాంటి ట్రీట్ ఇవ్వాలని డిసైడ్ అయినట్లున్నారు. ఏది ఏమైనా, ప్రభాస్ ను ఇలా చూడటం ఫ్యాన్స్ కు కచ్చితంగా ఒక ఫ్రెష్ వైబ్ లాంటిది. బాక్సాఫీస్ దగ్గర వందల కోట్లు కొల్లగొట్టే ఈ బాహుబలి, ఒక చిన్న యాపిల్ తో ఇంటర్నెట్ ను ఇంతలా ఆకర్షించడం ప్రభాస్ కే చెల్లింది. ఈ కొత్త లుక్, ఆ పాజిటివ్ వైబ్ చూస్తుంటే.. రాబోయే సంక్రాంతికి బాక్సాఫీస్ దగ్గర కూడా డార్లింగ్ నవ్వుల పంట పండించడం ఖాయంగా కనిపిస్తోంది.

# బిగ్ బాస్ 9.. తనూజకి మరో ఛాన్స్..!

బిగ్ బాస్ సీజన్ 9లో మరోసారి లీడర్ బోర్డ్ లో టాప్ లో దూసుకెళ్తుంది తనూజ. ఈ సీజన్ లో మొదటి నుంచి తన ఆట తీరుతో ఆకట్టుకుంటూ వస్తున్న ఆమె ఫైనల్ వీక్ కి ముందు వారం లీడర్ బోర్డ్ టాస్క్ లో కూడా తన ఆట తీరుతో ఆకట్టుకుంటూ వస్తుంది. బిగ్ బాస్ సీజన్ 9లో తనూజ ఆల్రెడీ ఈ వారం లీడర్ బోర్డ్ లో టాప్ లో ఉండి ఆడియన్స్ కి ఓటింగ్ అప్పీల్ చేసే ఛాన్స్ అందుకోగా గురువారం ఫైనల్ గా లీడర్ బోర్డ్ లో టాప్ లో ఉండి మరోసారి ఓట్



అప్పీల్ ఛాన్స్ అందుకుంది.ఈ వారం రెండోసారి ఛాన్స్.. సంజనా, తనూజ ఇద్దరికి ఆ ఛాన్స్ రాగా అందులో ఆడియన్స్ సంజనాకి కాకుండా తనూజాకే ఓట్ అప్పీల్ ఛాన్స్ ఇచ్చారు. ఆల్రెడీ ఆమె ఒకసారి ఓట్ అప్పీల్ చేసింది. ఈ వారం రెండోసారి ఆ ఛాన్స్ వచ్చింది. సో దీని వల్ల తనూజని ఇష్టపడే ఆడియన్స్ కి మరింత రీచ్ అయ్యేలా జరిగింది. తనూజ కూడా ఈ సీజన్ విన్నర్ అయ్యే ఛాన్స్ లేకపోలేదు. పోటీగా ఉన్న కళ్యాణ్, ఇమ్మాన్యుయెల్ కి ఈక్వల్ గా తన ఆట తీరుతో ఆడియన్స్ ని మెప్పించింది. ఐతే ఫైనల్ గా ఎవరు టైటిల్ విజేతగా నిలుస్తారు అన్నది తెలియాల్సి ఉంది. బిగ్ బాస్ సీజన్ 9లో లేడీ విన్నర్ అయితే చూడాలని ఆమె కోరుతుంది. అందుకే వచ్చిన ఆడియన్స్ కి కూడా అదే తన రిక్వెస్ట్ గా చెబుతుంది. బిగ్ బాస్ నాన్ స్టాప్ లో బిందు మాధవి విన్నర్ అయ్యింది. ఐతే ఈసారి సీజన్ 9 టైటిల్ విజేతగా తనూజ నిలుస్తుందా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. టికెట్ టు ఫినాలే టాస్క్. టాప్ 3లో ఉన్న కళ్యాణ్, తనూజ, ఇమ్మాన్యుయెల్ ముగ్గురికి సమాన అవకాశాలు ఉన్నాయి. ఐతే ఇమ్మాన్యుయెల్, తనూజ సెలబ్రిటీస్ కాగా కళ్యాణ్ కామనర్ గా వచ్చి టాప్ 3లో ఉన్నాడు. అంతేకాదు ప్రతి టాస్క్ లో అతను తన ఎఫర్ట్స్ తో మెప్పిస్తూ వచ్చాడు. ఈ సీజన్ చివరి కెప్టెన్ అవ్వడమే కాకుండా టికెట్ టు ఫినాలే టాస్క్ గెలిచి ఫస్ట్ ఫైనలిస్ట్ అయ్యాడు కళ్యాణ్. సో ఇమ్మాన్యుయెల్, కళ్యాణ్ ని దాటి తనూజ దాకా టైటిల్ వస్తుందా లేదా అన్నది ఆమెకు పడే ఓటింగ్ బట్టి డిసైడ్ అవుతుంది. బిగ్ బాస్ సీజన్ 9లో ఎప్పుడూ లేని విధంగా ఈసారి ముగ్గురికి విన్నింగ్స్ ఛాన్స్ లు ఉన్నాయి. ప్రతి సీజన్ లో కేవలం ఇద్దరి మధ్య టఫ్ ఫైట్ ఉంటుంది. మూడో వ్యక్తికి ఛాన్స్ ఉండేది కాదు కానీ ఈసారి మాత్రం టాప్ 3 ముగ్గురికి ఆ అవకాశాలు ఉన్నాయని అనిపిస్తుంది. ఐతే మెజారిటీ పీపుల్ ఎవరికి ఓట్ వేస్తారో వారే టైటిల్ విజేతగా నిలిచే అవకాశం ఉంటుంది. సో నెక్స్ట్ వీకెండ్ విన్నర్ డిసైడ్ అవుతుంది కాబట్టి ఫైనల్ ఎపిసోడ్ కచ్చితంగా నెక్స్ట్ లెవెల్ లో ఉండబోతుంది.

# బ్రహ్మోత్సవం ఫ్లాప్ కాదు.. లాభాలపై నిర్మాత క్లారిటీ!

కొన్ని కొన్ని చిత్రాలు కథ ఎంత బాగున్నా.. థియేటర్లలోకి వచ్చేసరికి ఏదో ఒక సందర్భంలో ఆడియన్స్ కి కనెక్ట్ కాకపోతే అది కచ్చితంగా డిజాస్టర్ గానే మిగులుతుంది. అయితే అలాంటి చిత్రాలు మళ్లీ టీవీల్లో ప్రసారమైతే మాత్రం వాటికి మంచి టీఆర్పీ రేటింగ్ ను కట్టబెడుతూ ఉంటారు ఆడియన్స్. అలా థియేటర్లలో డిజాస్టర్ గా నిలిచి.. టీవీలలో సత్తా చాటిన చిత్రాలు ఎన్నో ఉన్నాయి. ఇదిలా ఉండగా మరొకవైపు థియేటర్లలో ఫ్లాప్ టాక్ తెచ్చుకొని.. లాభాల వర్షం కురిపించిన చిత్రాలు కూడా లేకపోలేదు. అలాంటి చిత్రాలలో మహేష్ బాబు హీరోగా నటించిన బ్రహ్మోత్సవం సినిమా కూడా ఒకటి. నిజానికి ఈ సినిమా ప్రేక్షకులను మెప్పించలేదు కానీ ఇది మాత్రం ఫ్లాప్ కాదు అని, లాభాల వర్షం కురిపించింది అని నిర్మాత చెప్పుకొచ్చారు. మరి అసలు విషయం ఏమిటో ఇప్పుడు చూద్దాం. ప్రముఖ డైరెక్టర్ శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో పొట్లూరి ప్రసాద్, ఘట్టమనేని మహేష్ బాబు నిర్మాణంలో 2016 లో వచ్చిన ఫ్యామిలీ ఎంటర్టైనర్ చిత్రం బ్రహ్మోత్సవం. దాదాపు 75 కోట్ల బడ్జెట్తో తెరకెక్కిన ఈ సినిమా డిజాస్టర్ టాక్ తెచ్చుకుంది. నిజానికి సమంత , జయసుధ, కాజల్, ప్రణీత సత్యరాజ్ ఇలా ఎంతోమంది భారీ తారాగణం ఒకే సినిమాలో కనిపించి, అందరిని ఆకట్టుకున్నారు. ముఖ్యంగా భారీ తారాగణం మాత్రమే కాకుండా ఇందులోని పాత్రలు కూడా ప్రేక్షకులకు మంచి వినోదాన్ని పంచాయి. కానీ పలు కారణాలవల్ల ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఇక ఈ సినిమా డిజాస్టర్ టాక్ తెచ్చుకోవడంతో చాలామంది మహేష్ అభిమానులు, ప్రేక్షకులు ఆఖరికి విమర్శకులు కూడా డైరెక్టర్ పై విమర్శలు గుప్పించారు.. అసలు డైరెక్టర్ కు ఇంత అందమైన ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్ మూవీని తెరపై చూపించడానికి సాధ్యపడలేదు అంటూ ఎన్నో ట్రోల్స్ కూడా చేశారు. అయితే దీనిపై మహేష్ బాబు స్పందించారు కూడా.. బ్రహ్మోత్సవం సినిమా డిజాస్టర్ కావడానికి దర్శకుడిని నిందించవద్దు.. ఎందుకంటే నేనే బాధ్యత వహించాలి అనుకుంటున్నాను. ముఖ్యంగా ఈ చిత్రానికి దర్శకుడిగా శ్రీకాంత్ అడ్డాలను ఎంచుకోవడం అనేది పూర్తిగా నా తీర్పులోనే పొరపాటు ఉంది" అంటూ మహేష్ బాబు చెప్పుకొచ్చారు. మొత్తానికైతే తన వైఫల్యాన్ని అంగీకరించడంతో ఆయన గొప్ప మనసుకు అప్పట్లో ప్రశంసలు కూడా కురిసాయి. అలా ఫ్లాప్ టాక్ తెచ్చుకున్న బ్రహ్మోత్సవం సినిమా ఇన్నేళ్ల తర్వాత ఈ చిత్రం నిర్మాత ఈ సినిమా ఫ్లాప్ కాదని.. లాభాల వర్షం కురిపించింది అని చెప్పి అందరిని ఆశ్చర్యపరిచారు. విషయంలోకి వెళ్తే.. ఈ చిత్రం నిర్మాత ప్రసాద్ వి పొట్లూరి మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవం సినిమా ఫ్లాప్ అన్నారు. కానీ ఈ చిత్రం ద్వారా నాకు ఐదు కోట్ల లాభం వచ్చింది అంటూ ఆయన స్పష్టం చేశారు.





# మళ్ళీ అదే మిస్టేక్ చేస్తోన్న కాజల్.. బెడిసి కొట్టిందా ఇక అంతే!

హీరోలతో పోల్చుకుంటే హీరోయిన్స్ కి సినీ ఇండస్ట్రీలో లైఫ్ టైం చాలా తక్కువ అనే చెప్పాలి. ముఖ్యంగా హీరోల వయసు 6 పదులు.. కాదు కాదు ఏడు పదుల వయసు దాటినా ఇంకా హీరోలుగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తూ ఉంటారు. అయితే హీరోయిన్స్ మాత్రం పెళ్లయిన లేదా వారి సినిమాలు వరుసగా ఫ్లాప్ లైనా సరే ఇక మళ్ళీ వారికి అవకాశాలు రావు అనడంలో సందేహం లేదు. ఇప్పుడు అలాంటి జాబితాలోకి కాజల్ అగర్వాల్ కూడా చేరిపోయింది. ఒకప్పుడు చందమామ, లక్ష్మీ కళ్యాణం, మగధీర వంటి చిత్రాలతో భారీ పాపులారిటీ అందుకున్న ఈ ముద్దుగుమ్మ ఎంతోమంది స్టార్ హీరోల సరసన నటించి మరింత ఇమేజ్ దక్కించుకుంది. సినీ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్గా చలామణి అయిన కాజల్ అగర్వాల్ సినిమా అవకాశాలు కాస్త తగ్గడంతో తన చిన్ననాటి స్నేహితుడిని ప్రేమించి మరీ పెళ్లి చేసుకుంది. పెళ్లయిన కొంతకాలానికే పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. ఇక వివాహం అనంతరం మళ్లీ కంబ్యాక్ ఇచ్చింది కానీ అనుకున్నంత స్థాయిలో అవకాశాలు రాలేదు. ముఖ్యంగా తెలుగులో అయితే ఈమెను పలకరించే వారే లేరు అనే కామెంట్లు కూడా వ్యక్తమవుతున్నాయి. అలాంటి ఈమెకు ఇప్పుడు తెలుగులో వెబ్ సిరీస్ చేసే అవకాశం వచ్చింది.విషయంలోకి వెళ్తే.. ప్రముఖ ఓటీటీ ఫ్లాట్ ఫామ్ జియో హాట్ స్టార్ నిర్మిస్తున్న ఒక వెబ్ సిరీస్ లో కాజల్ నటిస్తున్నట్లు సమాచారం. ఇకపోతే ఈ వెబ్ సిరీస్ రీమేక్ కావడంతో అందరూ ఆశ్చర్యపోతున్నారు. హిందీలో భారీ సక్సెస్ అందుకున్న ఆర్య కు ఇది రీమేక్ అట. అయితే ఆర్య కూడా ఒక విదేశీ సిరీస్ కు రీమేక్. దానిని ఇప్పుడు దక్షిణాదిన రీమేక్ చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇకపోతే హిందీ వెర్షన్ లో సుస్మిత సేన్ ప్రధాన పాత్ర పోషించింది. ఇందులో ఆమె నడి వయస్కురాలు పాత్ర పోషించింది. పైగా వయసుకు ఎదిగిన పిల్లలు కూడా ఉంటారు. అలాంటి పాత్రలో ఇప్పుడు కాజల్ నటించబోతోంది అంటే పెద్ద సాహసం అనే చెప్పాలి. నిజానికి ఇంతకుముందు ఈమె లైవ్ టెలికాస్ట్ అనే హారర్ వెబ్ సిరీస్ లో నటించింది. కానీ దీనికి పెద్దగా స్పందన రాలేదు. అయితే ఇప్పుడు మళ్లీ అదే మిస్టేక్ చేయబోతుందనే వార్తలు వినిపిస్తున్నాయి. అలా ఇప్పుడు మళ్లీ వెబ్ సిరీస్ చేయనుంది. పైగా వయసుకు వచ్చిన ఇద్దరు పిల్లలకు తల్లిగా నటించబోతోంది అని తెలిసి అందరూ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఒకవేళ ఈ వెబ్ సిరీస్ గనుక బెడిసి కొట్టిందంటే పరిస్థితి ఏంటి అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు.. అసలే హీరోయిన్గా అవకాశాలు లేక సతమతమవుతున్న కాజల్ అగర్వాల్ ఇప్పుడు ఈ రీమేక్ వెబ్ సిరీస్ కి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పలు అనుమానాలకు దారితీస్తోంది. మరి ఈ వెబ్ సిరీస్ తో కాజల్ ఎలాంటి సక్సెస్ అందుకుంటుందో చూడాలి.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**